తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గర్జం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
ఆదివారం
7 జూలై 2024
సంపుటి : 02
సంచిక : 35
పేజీలు : 10
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



# నేడు గోల్కొండ బోనాలు



- భారీగా ఏర్పాట్లు చేసిన ప్రభుత్వం
- భారీగా పోలీసు బందోబస్తు
- బోనాల ఏర్పాట్లకు మంత్రుల నిధులు విడుదల
- ఆలయాలకు చెక్కులు పంపిణీ చేసిన మంత్రులు

తరంగాలు- హైదరాబాద్,

తెలంగాణలో ఆషాఢ బోనాల పండుగను ఎంతో భక్తితో చేసుకుంటారు. ఆదివారం గోల్కొండ బోనాలతో పండగలు ప్రారంభం అవుతాయి. తరవాత సికిందరాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారికి బోనమెత్తుతారు. తరవాత పాతబస్తీ లాల్‌దర్వాజ అమ్మవారి బోనాలు వరుస ఆదివారాల్లో జరుగుతాయి. గోల్కొండ బోనాల జాతర ఆదివారం నుంచి ప్రారంభం కానుంది. కోటలోని అమ్మవారికి తొలి బోనం సమర్పించడంతో ప్రారంభమయ్యే ఈ వేడుక సిటీలో దాదాపు నెల రోజుల పాటు జరగనుంది. కోటలోని అమ్మవారికి తొ÷–టటెల, ఫలహార బండ్ల ఊరేగింపులు, రంగం, బలిగంప ఊరేగింపు వంటి వాటితో నగర వీధులు కోలాహలంగా -మిగతా 2 లో





## హామీల అమలులో రేవంత్ విఫలం

-కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ విమర్శ

హైదరాబాద్,

రేవంత్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ విమర్శించారు. కే. కేశవరావుతో కాంగ్రెస్ పార్టీ రాజీనామా చేయించిందని.. మరి బీఆర్ఎస్ నుంచి వచ్చిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో ఎందుకు రాజీనామా చేయించడం లేదని ప్రశ్నించారు. పార్టీ ఫిరాయింపులను చేపట్టవద్దని కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టుకోలేదా.. -మిగతా 2 లో

# ముగిసిన సీఎంల స్థాయి భేటీ



- విభజన సమస్యలపై రెండు కమిటీల ఏర్పాటు
- మంత్రులతో ఒకటి, అధికారులతో మరోటి ఏర్పాటు
- అనేక అంశాలతో పాటు, ఐదుగ్రామాల విలీనంపై చర్చలు
- విభజన అంశాలపై రోడ్ మ్యాప్ ఖరారు
- మరోమారు భేటీకి ఇరు రాష్ట్రాల సిఎంల అంగీకారం

తరంగాలు- హైదరాబాద్,

విభజన సమస్యల పరిష్కారమే అజెండాగా హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో ఏర్పాటు చేసిన తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం ముగిసింది. దాదాపు రెండు గంటలపాటు సాగిన భేటీలో పది కీలక అంశాలపై ముఖ్యమంత్రులు చర్చించారు. సమస్యల పరిష్కారానికి మంత్రులతో ఒక కమిటీ, అధికారులతో మరో కమిటీ వేయాలని నిర్ణయించినట్టు సమాచారం. ముఖ్యంగా ఇరు రాష్ట్రాల ప్రయోజనాలకు భంగం కలగకుండా పరిష్కారాలు ఉండాలని సమావేశంలో నిర్ణయించారు. పెండింగ్ -మిగతా 2 లో

## సిఎంల భేటీపై బిఆర్ఎస్ అక్కసు

- సమస్యలు పరిష్కారం కావడం వారికి ఇష్టం లేదు
- గత పదేళ్ల పాలనా కాలమే ఇందుకు నిదర్శనం
- కెసిఆర్ తీరు దారుణంగా ఉందన్న తీన్మార్ మల్లన్న

2




## నియోజకవర్గానికో నాలెడ్జ్ సెంటర్

- యువతకు స్కిల్ శిక్షణ కోసం ఏర్పాటు
- బడ్జెట్ సన్నాహక సమావేశంలో డిప్యూటి సిఎం
- సీతక్కతో కలసి సమీక్షించిన భట్టి విక్రమార్క
- మిషన్ భగీరథ నిధుల దుర్వినియోగంపై ఆరా
- ప్రతి ఆవాసానికి మంచినీరు అందించాలని ఆదేశాలు

తరంగాలు–హైదరాబాద్,

రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లను ప్రారంభించనున్నట్లు డిప్యూటీ సీఎం మల్లు భట్టి మల్లు విక్రమార్క అన్నారు. ఇసచివాలయంలో మంత్రి సీతక్కతో కలిసి బడ్జెట్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోటీ పరీక్షల కోచింగ్‌కు నిపుణులైన వారితో ఉచితంగా గ్రామీణ యువతకు శిక్షణ ఇప్పిస్తామన్నారు. నాలుగు నెలల్లో ఈ నాలెడ్జ్ సెంటర్ల నిర్మాణాలు పూర్తవుతాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే అంశాన్ని సీరియస్‌గా తీసుకోవాలన్నారు. యువత ఉపాధి లేక ఇబ్బందులుపడుతున్నారన్నారు. ఫీజు

-మిగతా 2 లో



## బిఆర్ఎస్‌కు వరుస షాక్‌లు

- తలలు పట్టుకుంటున్న బిఆర్ఎస్ నేతలు
- ఎవరు పార్టీ వీడుతారో అర్థం కాని పరిస్థితి
- సైలెంట్‌గా చేరిపోయిన బండ్ల కృష్ణమోమన్ రెడ్డి

తరంగాలు–హైదరాబాద్,

తెలంగాణలో అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల తర్వాత ఊహించని పరిణామాలే చోటుచేసుకుంటున్నాయి. ప్రతిపక్ష బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, కీలక నేతలు ఎప్పుడు గులాబీ కండువా తీసేసి.. కాంగ్రెస్ కండువా -మిగతా 2 లో

# 22నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు




- ఆగస్టు 12 వరకు బడ్జెట్ సమావేశాలు
- 23న బడ్జెట్ ప్రవేశ పెట్టనున్న నిర్మలా సీతారామన్
- వివరాలు వెల్లడించిన కేంద్రమంత్రి కిరణ్ రిజిజు

తరంగాలు–న్యూఢిల్లీ,

సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో విజయం సాధించి, నరేంద్రమోదీ నేతృత్వంలో మూడోసారి ఎన్డీయే కూటమి కొలువుదీరిన వేళ..ఇటీవలే పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం అయ్యాయి. ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగించారు. ఈ క్రమంలో కొత్త ప్రభుత్వం జులై 23న బడ్జెట్‌ను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనుంది. 2024–25 ఆర్థిక -మిగతా 2 లో




## ఇక ఏటా రెండుసార్లు టెట్

- ఆదేవాలు జారీచేసిన విద్యాశాఖ

హైదరాబాద్,

టీచర్ పోస్టులకు ప్రిపేరయ్యే అభ్యర్థులకు టీ సర్కార్ వెసులుబాటు కల్పించింది. ఇప్పటినుంచి ఏడాదికి రెండుసార్లు టెట్ (టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ ) నిర్వహిస్తామని తెలిపింది. ఈ మేరకు రాష్ట్ర విద్యాశాఖ అధికారంగా -మిగతా 2 లో

# నేడు గోల్కొండ బోనాలు

(మొదటి తరువాయి)

మారనున్నాయి. ఈ నెల 14న సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారికి, 21న లాల్ దర్వాజ శ్రీ సింహవాహిని అమ్మవారికి యాత్రికులు బోనాలు సమర్పిస్తారు. తిరిగి గోల్కొండ కోటలో బోనాల సమర్పణతో వేడుక ముగియనుంది. జాతర ప్రారంభ సూచికగా జగదాంబిక అమ్మవారి ఆలయ మార్గంలోని మెట్లకు స్థానికులు శుక్రవారం పూజలు చేశారు. సిటీలో అత్యంత వేడుకగా జరిగే బోనాల జాతర కోసం అన్ని ఏర్పాట్లు చేసినట్లు అధికారులు చెప్పారు. సిటీలోని అమ్మవారి ఆలయాలను అందంగా ముస్తాబు చేసినట్లు వెల్లడించారు. సంబరాలు ప్రశాంతంగా జరిగేలా పలు సెన్సిటివ్ ఏరియాలలో బలగాలను మోహరిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఆషాడ మాసంలో బోనాల శోభతో రాష్ట్రమంతట కూడా అమ్మవారి ఆలయాల్లో ఆదివారం, గురువారం బోనాలను సమర్పిస్తారు. ఈ నేపథ్యంలో ఈసారి కూడా బోనాల పండుగ ఆదివారం జులై 7 నుంచి ప్రారంభంకానుంది. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను రాష్ట్ర, దేశ వ్యాప్తంగా నిలిచేలా ఉత్సవాలు నిర్వహించాలని సీఎం ఆదేశించారని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. శనివారం బేగంపేట హోటల్ హరితా టూరిజం ప్లాజాలో ఆషాఢ మాసం బోనాల దశాబ్ద ఉత్సవాలు 2024కి సంబంధించిన దేవాలయాల కమిటీలకు చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథులుగా దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరయ్యారు. దశాబ్ది ఉత్సవాల వేళ బోనాలను పటిష్టంగా నిర్వహిస్తామని మంత్రి సురేఖ తెలిపారు. తమకు ఇప్పుడు కలిసి వచ్చిందని అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి అందరికీ ఆషాఢ మాస బోనాల ఉత్సవాల శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రమంతా సమృద్ధిగా వర్షాలు పడి, మంచి పంటలు పండాలని ప్రజలంతా సంతోషాలతో ఉండలని అమ్మవారిని కోరుకుంటున్నామన్నారు. జూలై 7వ తేదీ నుండి గోల్కొండ బోనాలతో ఆషాఢ మాస బోనాల ఉత్సవాలు ప్రారంభమవుతాయన్నారు. తెలంగాణ ఆషాఢ మాస దశాబ్ది బోనాల ఉత్సవాలను ఘనంగా జరపడానికి ప్రభుత్వం తరుపున అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. అధికారులను, స్థానిక దేవాలయాల కమిటీలను సమన్వయం చేసుకుంటూ ఉత్సవాలు విజయవంతం అయ్యేలా చేస్తున్నామని చెప్పారు. ప్రభుత్వం ఎన్ని ఏర్పాట్లు చేసినా ఉత్సవాల విజయవంతానికి హైదరాబాద్ ప్రజల సహకారం కావాలని అన్నారు. ఏ విధమైన సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం తరుపున అధికారులను ఆదేశించామన్నారు. శాంతి భద్రతలను కాపాడుతూ ఉత్సవాలను విజయవంతం చేయడానికి అందరూ భాగస్వామ్యం కావాలని చెప్పారు. దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ.. సీఎం రేవంత్ రెడ్డితో మాట్లాడి అదనపు నిధులు తీసుకొచ్చారన్నారు. నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా జాగ్రత్త పడాలని సూచించారు. ఇదిలావుంటే ఆషాడమాసంలో గ్రామదేవతలను పూజించే సంప్రదాయం విస్తృతంగా కనపిస్తుంది. ముఖ్యంగా గ్రామాల్లో ఈ సంప్రదాయాలు ఎక్కువగా కనిపిస్తాయి. బోనాల విషయానికొస్తే సికింద్రాబాద్, హైదరాబాద్ తో పాటూ తెలంగాణ వ్యాప్తంగా,రాయలసీమలో కొన్ని ప్రాంతాల్లో ఉండే హిందువులు జరుపుకుంటారు. భాగ్యనగరంలో బోనాలంటే ఆ కళే వేరు. దీన్నే ఆషాడం జాతర అనికూడా పిలుస్తారు. 1869లో జంట నగరాలలో ప్లేగువ్యాధి వ్యాపించినప్పుడు అమ్మవారి ఆగ్రహానికి గురయ్యామని భావించిన ప్రజలంతా అమ్మను శాంతింపజేసేందుకు ఈ పండుగ చేయడం ప్రారంభించారు. ఈ ఉత్సవం ముందుగా గోల్కొండలో కొలువై ఉన్న మహంకాళీ ఆలయం నుంచి ప్రారంభమై సికింద్రాబాద్, పాతబస్తీ ఆలయాల్లో వరుసగా జరుగుతుంది. ఈఉత్సవాల వేడుకల్లో ప్రధానమైనవి 8 అంగాలు.. ఘటోత్సవం, బోనాలు సమర్పించడం మొదలు.. రంగం, నిమజ్జనం వరకు ఉంటాయి. ప్రత్యేకమైన ఘటం (కలశం)లో అమ్మవారిని ఆవాహనచేసి ఊరేగింపుగా తీసుకెళతారు. బోనాలు ప్రారంభమైన మొదటి రోజు( జులై 7నుంచి) నుంచి పద్నాలుగో రోజు వరకూ ప్రతి రోజూ రెండు పూటలా అమ్మవారు కలశం రూపంలో నగరాల్లో, ఊర్లలో తిరుగుతూ భక్తుల నుంచి పూజలందుకుంటుంది. ఘటం అంటే కళశం నగరవీధులగుండా ఉరేగింపుగా తీసుకెళతారు. ఈ ఘటంపై అమ్మవారి రూపాన్ని చిత్రీకరిస్తారు. ఆలయ పూజారి ఒళ్లంతా పసుపు పూసుకుని ఘటాన్ని ఊరేగిస్తారు.. బోనం అంటే భోజనం..అనుక్షణం కాపాడే శక్తి స్వరూపిణికి కృతజ్ఞతా పూర్వకంగా సమర్పించే ఆహారం. ఎవరెవరు ఎలాంటి మొక్కులు తీర్చుకుంటామని మొక్కుకున్నారో అవన్నీ అమ్మకు చెల్లిస్తారు. ముఖ్యంగా చక్కెరపొంగలి, బెల్లపు పొంగలి, కట్టెపొంగలి, పసుపు అన్నం ఇలా వివిధ రకాల ఆహారాన్ని సమర్పిస్తారు. ఇల్లు వాకిలి శుభ్రంచేసి , తలకు స్నానం ఆచరించి, నూతన వస్త్రాలు ధరించి ..నైవేద్యం తయారు చేస్తారు. పసుపు, కుంకుమ, వేపాకులతో అలంకరించిన పాత్రలో అన్నాన్ని ఉంచి దానిపై మూతపెట్టి దీపం వెలిగించి..గుంపుగా వెళ్లి మొక్కులు చెల్లించుకుంటారు. సర్వ రోగనివారిణి అయిన వేపాకులను ఎన్నో ఔషధ గుణాలన్న పసుపునీటిలో ముంచి అమ్మవారికి సమర్పించే ఆచారాన్నే వేపాకు సమర్పించడం అంటారు. వానాకాలం మొదలైన సందర్భంగా వ్యాపించే క్రిమికీటకాలను తరిమికొట్టేందుకు క్రిమినాశినిగా వేపాకు ఉపయోగపడుతుంది...

# ముగిసిన సీఎంల స్థాయి భేటీ

(మొదటి తరువాయి)

సమస్యల పరిష్కారంపై ఇద్దరు ముఖ్యమంత్రులు అధికారుల సూచనలు తీసుకున్నారు. న్యాయపరమైన చిక్కులపై కూడా చర్చించారు. షెడ్యూల్ 10లోని అంశాలపైనే ప్రధానంగా చర్చ జరిగింది. నిర్ణీత వ్యవధిలో సమస్యలు పరిష్కరించుకోవాలనే ఏకాభిప్రాయానికి ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు వచ్చినట్టు తెలిసింది.తెలంగాణ నుంచి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, సీఎస్ శాంతి కుమారి పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు మంత్రులు అనగాని సత్యప్రసాద్, బి.సి.జనార్ధన్‌రెడ్డి, కందుల దుర్గేష్, సీఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్, ఇతర అధికారులు హాజరయ్యారు.ప్రధానంగా చర్చించిన అంశాల్లో ఇవి ఉన్నట్లు తెలుస్తోంది. రాష్ట్ర పునర్ వ్యవస్థీకరణ చట్టం షెడ్యూలు 9, 10లో పేర్కొన్న సంస్థల ఆస్తుల పంపకాలు. విభజన చట్టంలో పేర్కొనని సంస్థల ఆస్తుల పంపకాలు. ఆంధ్రప్రదేశ్ ఫైనాన్షియల్ కార్పొరేషన్ అంశాలు. పెండింగ్ విద్యుత్తు బిల్లులు, విదేశీ రుణసాయంతో ఉమ్మడి రాష్ట్రంలో 15 ప్రాజెక్టులు నిర్మించారు. వాటి అప్పుల పంపకాలు. ఉమ్మడి సంస్థలకు చేసిన ఖర్చుకు చెల్లింపులు. హైదరాబాద్‌లో ఉన్న మూడు భవనాలు ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించే అంశం. లేబర్ సెస్ పంపకాలు. ఉద్యోగుల విభజన అంశాలు చర్చకు వచ్చాయి. మంత్రుల, అధికారుల కమిటీ వీటిపై చర్చించనుంది. హైదరాబాద్‌లోని ప్రజాభవన్ వేదికగా తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం ప్రారంభమైంది. రేవంత్ ఎలా ఉన్నావంటూ చంద్రబాబు ఆప్యాయంగా పలకరించారు. కొద్దిసేపు ఇద్దరు నేతలు మాట్లాడుకున్న తర్వాత సమావేశం ప్రారంభమైంది. ప్రస్తుతం అధికారుల సమక్షంలో విభజన చట్టంలో అంశాలు, ఆస్తుల పంపకంపై చర్చించారు. ఇద్దరు సీఎంల భేటీలో దీర్ఘకాలంగా పరిష్కారం కానీ సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని ప్రజలు ఆశిస్తున్నారు. ఏపీ కొన్ని డిమాండ్లను తెలంగాణ ప్రభుత్వం ముందు పెట్టగా.. తెలంగాణ కొన్ని డిమాండ్లను ఏపీ ప్రభుత్వం ముందు పెడుతోంది. కొన్ని అంశాల్లో మాత్రం ఏకాభిప్రాయం వచ్చే అవకాశం కనిపించడం లేదు. ముఖ్యంగా విలీన గ్రామాల విషయంలో చర్చించినట్లు తెలుస్తోది. 2014లో టీడీపీ ప్రభుత్వం ఏర్పడటానికి ముందు భవిష్యత్తులో పోలవరం ప్రాజెక్టుకు ఎటువంటి సమస్య తలెత్తకుండా ఉండేందుకు ఏడు మండలాలను ఏపీలో కలపాలని చంద్రబాబునాయుడు కోరగా.. కేందప్రభుత్వం సుముఖంగా స్పందించి.. ఏడు మండలాలను ఏపీలో విలీనం చేసింది. ఆ నిర్ణయాన్ని అప్పటి తెలంగాణ ప్రభుత్వం వ్యతిరేకించింది. ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం కూడా విలీన మండలాలను తెలంగాణలో కలపాలని కోరుతోంది. ఇది పక్కనపెడితే మిగిలిన అంశాల్లో ఎక్కువ అంశాలకు ఈ సమావేశంలో పరిష్కారం దొరికే అవకాశం ఉంది. ఈక్రమంలో ఆర్థికపరమైన అంశాలపై ఏవిధమైన చర్చ జరుగు తుందనేది ఆసక్తిగా మారింది.వీటితో పాలు ఏపీ, తెలంగాణ మధ్య వివాదం నెలకొన్న విద్యుత్ బకాయిల అంశంపై మంత్రులు, ఉన్నతాధికారులతో కలిసి చంద్రబాబు, రేవంత్ రెడ్డి చర్చించారు. పదేళ్లుగా పరిష్కారం కాని విభజన హామీలు, ఆస్తుల పంపకానికి సంబంధించిన అంశాలపై చర్చించారు. ప్రజా భవన్‌లో సమవేశమైన తెలుగు రాష్ట్రాల సీఎంలు రెండు గంటలపాటు చర్చలు జరిపారు. మరోసారి భేటీ కావాలని ఇద్దరు నేతలు నిర్ణయించారు. ప్రధానంగా భద్రాచలం నుండి ఏపీలో కలిపిన ఏడు మండలాల్లోని 5 గ్రామాలను తమకు తిరిగి ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం కోరింది. ఈ విషయంలో చంద్రబాబు సానుకూలంగా స్పందించినట్లు తెలుస్తోంది. భద్రాచలం పట్టణానికి అనుకుని ఉన్న ఎటపాక, కన్నాయిగూడెం, పిచ్చుకలపాడు, గుండాల, పురుషోత్తపట్నం పంచాయతీలను..తిరిగి తెలంగాణలో కలపాలన్న డిమాండ్ ఎప్పటి నుండో వినిపిస్తుంది. ఈ గ్రామాల విలీనంతో భద్రాచలం పట్టణ అభివృద్ధికి అవకాశం ఉంటుందని చెబుతోంది. అయితే ఓ రాష్ట్రంలోని గ్రామాలను వేరే రాష్ట్రంలో కలపాలంటే.. కేంద్ర అనుమతి తప్పనిసరి. కేంద్ర హోంశాఖకు లేఖ రాయాలని సమావేశంలో నిర్ణయించారు. ప్రజాభవన్ భేటీలో విభజన సమస్యల పరిష్కారానికి రోడ్ మ్యాప్ ఖరారు చేశారు ఇరువురు ముఖ్యమంత్రులు.

# నియోజకవర్గానికో నాలెడ్జ్ సెంటర్

(మొదటి తరువాయి)

రీయింబ్స్‌మెంట్ పథకం అందుబాటులోకి వచ్చాకి వేలాది మంది బీటెక్ పూర్తి చేసి స్కిల్స్ లేక గ్రామాల్లోనే ఉండిపోతున్నారన్నారు. గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లను పాత ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మిషన్ మిషన్ భగీరథ పథకం పనితీరుపై ఈ నెల 15 వరకు నివేదిక ఇవ్వాలని కోరారు. మిషన్ భగీరథ నీటిని వినియోగించుకునే అంశం గ్రామసభల్లో ఓ ఎజెండాగా చేర్చాలని మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. తెలంగాణ డ్రింకింగ్ వాటర్ సప్లై కార్పొరేషన్‌తో అన్ని ఆవాసాలను అనుసంధానం చేయాలని మంత్రి సీతక్క కీలక ఆదేశాలు జారీ చేశారు. మిగిలిపోయిన అన్ని ఆవాసాలకు రక్షిత మంచి నీరు అందించేలా చర్యలు చేపట్టాలన్నారు. అడవుల్లో నివసించే ప్రజలకు సైతం కుళాయి నీళ్లు అందించాలని ఆదేశించారు.అడవుల్లో విద్యుత్ లైన్లు వేసేందుకు కేంద్ర అటవీ శాఖ అనుమతులు ఇవ్వడం లేదని, అడవుల్లో ఉన్న ఆవాసాల్లో సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసి బోర్ల ద్వారా తాగునీటి సౌకర్యాన్ని కల్పించాలని ఆదేశించారు. నీటి సోర్స్ పాయింట్లు దగ్గర్లో ఉండేలా చూసుకోవాలన్నారు. గ్రామపంచాయతీల్లో ఓవర్ హెడ్ ట్యాంకులను ప్రతి 15 రోజులకు శుభ్ర పరచాలని సూచించారు. ప్రభుత్వం సరఫరా చేస్తున్న తాగునీటినీ వినియోగించే విధంగా ప్రజలకు నమ్మకం కలిగించాలని మంత్రి సీతక్క ఆదేశించారు. కాగా.. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ బడ్జెట్ ప్రతిపాదనలపై సన్నాహక సమావేశం నిర్వహించారు. డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి సీతక్క అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఈ ఆర్థిక సంవత్సరానికి అవసరమైన బడ్జెట్ ప్రతిపాదనలను ఆర్థిక శాఖకు పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు నివేదించారు. ఈ ఆర్థిక సంవత్సరానికి 51 వేల కోట్ల బడ్జెట్‌ను పీఆర్ అండ్ ఆర్డీ ప్రతిపాదించింది. గత బడ్జెట్లో పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు రూ.23 వేల కోట్లు కేటాయింపులు జరిగాయని తెలిపారు. చేయూత కింద పింఛన్ల మొత్తాన్ని పెంచాలని పీఆర్ అండ్ ఆర్డీ అధికారులు ప్రతిపాదనలు పంపించారు. చేయూత పథకం కోసం 22 వేల కోట్లు అవసరం అవుతాయని అంచన వేశారు. ప్రస్తుతం ఆసరా పెన్షన్ల కోసం రూ. 12 వేల కోట్లను ప్రభుత్వం ఖర్చు చేస్తుందన్నారు. గ్రామీణ రహదారుల బ్జడెట్‌ను రెట్టింపు చేయాలని ప్రతిపాదించారు.

# హామీల అమలులో రేవంత్ విఫలం

(మొదటి తరువాయి)

మరి ఇతర పార్టీ ఎమ్మెల్యేలను ఆ పార్టీలోకి ఎలా చేర్చుకుంటున్నారని ప్రశ్నించారు. శనివారం బీజేపీ కార్యాలయంలో బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహారంపై ప్రజలు ఆలోచన చేసున్నారని అన్నారు. గ్రూప్ 1 నిరుద్యోగులు ఆందోళన చేస్తున్న ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదని నిలదీశారు. బీఆర్ఎస్‌కు కాంగ్రెస్‌కి పెద్దగా తేడా ఏం లేదని అన్నారు. ఆరు గ్యారంటీలు అమలు ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. ఆరు గ్యారంటీలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మీడియాను డైవర్ట్ చేస్తుందని బండి సంజయ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# సిఎంల భేటీపై బిఆర్ఎస్ అక్కసు

హైదరాబాద్,

త ఇరు తెలుగు రాష్ట్రాల సమస్యలను పరిష్కరించే విదంగా ఇద్దరు సిఎంలు భేటీ కావడం శుభపరిణామమని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. ఇరు రాస్ట్రాల ప్రజలు కలిసిమెలసి జీవించాలన్న ఆకాంక్ష ఇంఉదలో ఉందన్నారు. రాష్ట్ర విభజన నేపథ్యంలో పరిష్కారం కానీ సమస్యలపై తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు నారా చంద్రబాబు నాయుడు, రేవంత్‌రెడ్డి.. శనివారం సాయంత్రం ప్రజాభవన్‌లో భేటీ అవుతున్నారు. ఈ నేపథ్యంలో ఈ అంశంపై కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న హైదరాబాద్‌లో స్పందించారు. ఇలా ఈ ఇద్దరు ముఖ్యమంత్రుల భేటీ శుభసూచకమని తెలుగు రాష్ట్రాల ప్రజలు భావిస్తున్నారన్నారు. రాష్ట్రాలు విడిపోయినా.. అన్నదమ్ముల వలె విభజన హామీల పరిష్కారం కానీ అంశాలు పరిష్కారం కోసం ఈ చర్చ జరుగుతుందని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణ రాష్ట్రం పట్ల ఉన్న ప్రేమ అందరికీ అర్ధమవుతుందన్నారు. ప్రజల ఆకాంక్షల మేరకు తెలుగు ముఖ్యమంత్రులు మాట్లాడుతుంటే.. దీనిని రాజకీయంగా ఉపయోగించుకొని బురద చల్లాలని బీఆర్ఎస్ పార్టీ నేతలు చూస్తున్నారని మండిపడ్డారు. సీఎంల భేటీ.. కేసీఆర్‌తోపాటు ఆయన పరివారానికి నచ్చడం లేదన్నారు.

# ఇక ఏటా రెండుసార్లు టెట్

(మొదటి తరువాయి)

ఉత్తర్వులు జారీ చేసింది. ప్రతి ఏడాది జూన్ లో ఒకసారి, డిసెంబర్ లో ఒకసారి టెట్ పరీక్ష నిర్వహించనున్నారు. మరోవైపు ఒక అభ్యర్థి ఎన్నిసా÷–లంల్గ÷నా టెట్ ఎగ్జామ్ రాసుకోవచ్చని ఉత్తర్వుల్లో తెలియజేసింది. టెట్ పరీక్ష పాస్ అయిన వారు మాత్రమే డీఎస్సీ రాసేందుకు అవకాశం కల్పించనున్నారు. టెట్ మార్కులను డీఎస్సీలో వెయిటేజీగా ఇవ్వనున్నారు.

# 22నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు

(మొదటి తరువాయి)

సంవత్సరానికిగానూ ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ మరోమారు బడ్జెట్‌ను సమర్పించనున్నారు. ఈ విషయాన్ని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ఎక్స్ వేదికగా వెల్లడించారు. ఈ నేపథ్యంలో జులై 22 నుంచి ఆగస్టు 12 వరకు బడ్జెట్ సమావేశాలు జరుగుతాయని తెలిపారు. ఎన్నికల సంవత్సరం కావడంతో ఈ ఏడాది ఫిబ్రవరి 1న నిర్మలమ్మ ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. ఇప్పుడు కొత్త ప్రభుత్వం ఏర్పడటంతో పూర్తి స్థాయి బడ్జెట్‌ను తీసుకొస్తున్నారు. మోదీ 3.0లో ప్రవేశపెట్టనున్న తొలి బడ్జెట్ ఇదే. దీంతో వరసగా ఏడుసార్లు బడ్జెట్ సమర్పించిన ఘనతను నిర్మలా సీతారామన్ అందుకోనున్నారు. ఇప్పటి వరకు మొరార్జీ దేశాయ్ వరసగా ఆరుసార్లు బడ్జెట్ సమర్పించారు. 2019లో రెండోసారి మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత సీతారామన్‌కు ఆర్థిక శాఖ బాధ్యతలు అప్పగించారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ తర్వాత బడ్జెట్ ప్రవేశపెట్టిన రెండో మహిళగా గుర్తింపు పొందారు. ఎప్పటిలా సూట్‌కేసులో కాకుండా రాజముద్ర ఉన్న ఎరుపు రంగు వస్త్రంలో బడ్జెట్ ప్రతులను తీసుకొచ్చే కొత్త సంప్రదాయానికి శ్రీకారం చుట్టారు. పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు బడ్జెట్ సమర్పణ తేదీలను కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు శనివారంనాడు ప్రకటించారు.

# బిఆర్ఎస్‌కు వరుస షాక్‌లు

(మొదటి తరువాయి)

కప్పుకుంటారో తెలియని పరిస్థితి ఉంది. ఇప్పటికే ఆరుగురు ఎమ్మెల్యేలు, ఆరుగురు ఎమ్మెల్సీలు కారు దిగి హస్తం గూటికి చేరడం.. మరో ఆరుగురు ఎమ్మెల్యేలు రెడీగా ఉన్నారనే వార్తలతో పార్టీ పరిస్థితి ఏంటనేది హైకమాండ్‌కే తెలియక తలలు పట్టుకుంటోంది..! ఈ క్రమంలో గద్వాల ఎ మ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కూడా సిఎం రేవంత్ సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. అయితే మూకుమ్మడిగా కాకుండా ఒకకొక్కరుగా పార్టీని వీడడం అర్థం కావడం లేదు. సరిగ్గా ఈ క్రమంలోనే తెలంగాణ భవన్ వేదికగా జరుగుతున్న బీఆర్ఎస్ కీలక సమావేశానికి పార్టీ సీనియర్ ఎమ్మెల్యేలు డుమ్మా కొట్టడం రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశం అవుతోంది. అసలే మరో ఆరుగురు గులాబీ పార్టీ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ కండువా కప్పుకోవడానికి రంగం సిద్ధం చేసుకున్నారనే వార్తల నేపథ్యంలో భేటీ జరగడం.. ఈ సమావేశానికి కొందరు ఎమ్మెల్యేలు రాకపోవడంతో ఏదో తేడా కొడుతోందనే అనుమానాలకు తావిచ్చినట్లయ్యింది. తొలిరోజు సమావేశానికి రాలేదు సరే.. రెండో రోజు కూడా హాజరుకాకపోవడంతో పార్టీ మార్పు పక్కా అనే వార్తలు గుప్పుమంటున్నాయి. జీహెచ్ఎంసీ కౌన్సిల్ సమావేశం జరగనున్న నేపథ్యంలో అనుసరించాల్సిన వ్యూహాలపై శుక్రవారం నాడు తెలంగాణ భవన్‌లో వేదికగా కీలక సమావేశం నిర్వహించడం జరిగింది. అయితే.. ఈ సమావేశానికి పలువురు ఎమ్మెల్యేలు హాజరుకాకపోగా శనివారం జరిగన కౌన్సిల్ సమావేశానికి రాకపోవడంతో పలు అనుమానాలకు తావిస్తోంది. కౌన్సిల్ భేటీకి ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, ప్రకాష్ గౌడ్, మహిపాల్ రెడ్డి డుమ్మా కొట్టారు. కౌన్సిల్ భేటీకి కచ్చితంగా హాజరుకావాలని అధిష్ఠానం నుంచి ఎమ్మెల్యేలకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినప్పటికీ హాజరుకాకపోవడం గమనార్హం.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI . TELTEL / 2022 / 83463

# రవీంద్రభారతిలో జరిగే మాదిగల దండోరా రజతోత్సవాలకు వేలాదిగా తరలిరండి

## "ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు కుమ్మరి కుంట్ల గణేష్ మాదిగ"





**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు భారత తొలి ప్రధాని సమసమాజ స్థాపనకై కృషిచేసిన కృషిపలుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించి దండోరా రజతోత్సవాల కరపత్రాన్ని రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు కుమ్మరి కుంట్ల గణేష్ మాట్లాడుతూ చాటింపులకు పెళ్లిళ్లకు చావులకు ఫలితం పరిమితమైన మాదిగ హక్కుల ఉద్యమం మొదలైన నుండి 30 సంవత్సరాలు రజతోత్సవాలు జరుపుకుంటున్న నా మాదిగ జాతి శబ్దం నా డబ్బుకు ఘనమైనటువంటి రజతోత్సవాలు జరుపుకోవడానికి ప్రతి పల్లె నుండి ఢిల్లీ వరకు 30 వసంతాలు(7 జులై 1994)పూర్తి చేసుకున్న మన మహా శబ్దం డప్పుకు మాదిగ కులంలో పుట్టిన ప్రతి ఒక్కరి బాధ్యతగా జులై 7న దండోరా పుట్టిన సంబరాలను అంబరాలకు తాకేటట్లుగా ప్రతి మాదిగ ఇంట్లో పండుగ జరపాలి. పదునైన ఆరే పని కత్తి పాంర్రాయి పని గూటం తోలు లంద మన వృత్తిలో భాగమైన ప్రతి పనిముట్టును జూలై 7 తారీఖున గుర్తుచేసుకొని ఘనంగా సత్కరించుకుందాము. ఆత్మకూరు(ఎం) మండలం నుండి వేలాదిగా రాజతోత్సవాలకు తరలిరావాలని కుమ్మరి కుంట్ల గణేష్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు వస్తుపుల స్వామి మాదిగ ఆత్మకూరు(ఎం) మండల ఇంచార్జ్ మేడి శ్రీనివాస్ మాదిగ మాజీ మండల అధ్యక్షుడు పంది రవీందర్ మాదిగ సంఘ పాక స్వామి మాదిగ ఎంఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు కదిరే నవీన్ మాదిగ మండల నాయకులు వస్తువుల ఎల్లయ్య మాదిగ మేడి చంద్రయ్య మాదిగ మేడి బాలకృష్ణ మాదిగ కదిరే దశరథ మాదిగ గట్టు శంకర్ మాదిగ మేడి నర్సింగరావు మాదిగ కొమ్ము ముత్తయ్య మాదిగ తదిరులు పాల్గొన్నారు.

## బాలుడు కంటి ఆపరేషన్ కు ఆర్థిక సహాయం అందజేసిన డా.ర్యాకల శ్రీనివాస్



**తరంగాలు ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలంలోని తాజ్పూర్ గ్రామానికి చెందిన షేక్ షరీఫ్ కుమారుడైన షేక్ యాకుబ్ పాషా (4)గత కొద్ది కాలం నుండి కంటి జబ్బు తో బాధపడుతు హైదరాబాద్ లో ఓ ప్రైవేట్ ఆసుపత్రి లో కంటి ఆపరేషన్ చికిత్స కోసం చేరారు. ఈ విషయం తెలుసుకున్న అదే గ్రామానికి చెందిన సమాజ సేవకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ తక్షణమే స్పందించి ఆర్థిక సహాయం అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో కుటుంబానికి అండగా ఉంటారని తెలిపారు.ఆపరేషన్ విజయవంతం కాగానే బాలుడు తండ్రి శరీప్ మాట్లాడుతూ గ్రామంలో ఎవరికి ఏ ఆపద వచ్చినా ఆదుకునే నాయకుడు, ఆపద్బాంధవుడు, నిస్వార్ధపరులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ అని తెలిపారు.

## కమ్యూనిటీ ప్లాన్టేషన్ చేయడానికి స్థల పరిశీలన



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కొరటికల్ గ్రామపంచాయతీలో కమ్యూనిటీ ప్లాంటేషన్ చేయడానికి స్థలాన్ని పరిశీలిస్తున్న ఉపాధి హామీ పథకం అధనపు కార్యక్రమ అధికారి బోడిగే రమేష్, టెక్నికల్ అసిస్టెంట్లు జమాండ్ల యాదిరెడ్డి, దంతూరీ శ్రీశైలం, పంచాయతీ కార్యదర్శి, క్షేత్ర సహాయకులు దంతూరీ సుమలత,గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## పల్లెర్లలో తాజా మాజీ ప్రజా ప్రతినిధులకు ఘనంగా సన్మానం

### -యువజన కాంగ్రెస్ మండల నాయకుడు ముద్దసాని వెంకటేష్ గౌడ్



**తరంగాలు , ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం పల్లెర్ల గ్రామంలో తాజా మాజీ జడ్పీటీసీ సభ్యులు కోడిత్యాల నరేందర్ గుప్తా నివాస గృహంలో యువజన కాంగ్రెస్ మండల నాయకులు ముద్దసాని వెంకటేష్ గౌడ్ తాజా మాజీ జడ్పీటీసీ సభ్యులు కోడిత్యాల నరేందర్ గుప్తాని , తాజా మాజీ ఎంపీటీసీ సభ్యులు సోలిపురం మల్లారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువ కప్పి ఘనంగా సన్మానించారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు , యువజన కాంగ్రెస్ నాయకులు , ఎన్ఎస్యూఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## కోసమే బిజెపి పార్టీ చేసే ప్రతి పని దేశ హితం కోసమే

### -మండల పార్టీ అధ్యక్షుడు గజరాజు కాశీనాథ్



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** భారతీయ జనతా పార్టీ చేసే ప్రతి పని దేశ హితం కోసం సమాజ నిర్మాణానికి దోహదపడతాయి. అందులో భాగంగానే మన ప్రధాని నరేంద్ర మోడీ మన్ కి బాత్ కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరూ తల్లుల గౌరవార్థం మొక్కలు నాటాలని ఇచ్చిన పిలుపు మేరకు శనివారం రోజు యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షులు గజరాజ్ కాశినాథ్ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి లోడి మహేష్,బూత్ అధ్యక్షులు లోడి వెంకటయ్య పాల్గొని మొక్కలు నాటారు.

## మిర్యాలగూడ పట్టణాన్ని స్వచ్ఛ పట్టణంగా తీర్చి దిద్దాలి.. పారిశుధ్య కార్మికులతో ఎమ్మెల్యే

### -బిఎల్ఆర్




మిర్యాలగూడ పట్టణంలో శనివారం ఉదయం 5గంటలకు పారిశుధ్య కార్మికులతో సమావేశం అయిన మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి – బిఎల్ఆర్ మున్సిపల్ పారిశుధ్య కార్మికులతో మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణాన్ని స్వచ్ఛ పట్టణంగా తీర్చి దిద్దాలి అంటే మీ పారిశుధ్య కార్మికులే ప్రాధాన్య పాత్ర పోషించాలి ...ముఖ్యంగా పట్టణంలోని ప్రధాన సెంటర్స్ ఐన బస్టాండ్, రైతు మార్కెట్, మున్సిపల్ కాంప్లెక్స్, రాజీవ్ చౌక్, డాక్టర్స్ కాలనీ వంటి ఏరియాలలో ప్రజలు నిత్యం తిరుగుతూ ఉంటారు కావున ఈ ఏరియాలలో చెత్త అనేది ఎవ్వరికీ కనిపించకుండా పరిశుభ్రంగా ఉండాలి.. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో చెత్త వలన దోమలు అధికమై ప్రజలు రోగాల బారిన పడే అవకాశం ఉంటుంది కావున.. ప్రతిఒక్క కార్మికుడు ఒక బాధ్యత గా పనిచేయండి మీకు ప్రతీ విషయంలో నేను తోడుగా ఉంటాను, మీ సమస్యలు ఏమి ఉన్నా పరిష్కారం చేస్తాను.... రాబోయే ఆగస్టు 15 తేది మన 78వ స్వాతంత్ర దినోత్సవం వరకు మిర్యాలగూడ పట్టణంలో చెత్త అనేది లేకుండా చేయాలి అని అన్నారు..

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధి దారులకు అందజేసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలన్న





**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండల కేంద్రంలో ముఖ్యమంత్రి సహాయనిది సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను తుర్కపల్లి మండలానికి చెందిన వివిధ గ్రామాల లబ్ధి దారులకు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య శనివారం నాడు యాదగిరిగుట్టలోని తన కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అండేం సంజీవ రెడ్డి,యాదగిరి గుట్ట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుడి పాటి మధు సూదన్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దనావత్ శంకర్ నాయక్, తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్,చాడ భాస్కర్ రెడ్డి,ఓబీసీ సెల్ జిల్లా కో ఆర్డినేటర్ దేవరుప్పల ఐలయ్య, దత్తాయపల్లి,ధర్మారం గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు మల్లేశం, రాజు తదితరులు ఉన్నారు.

## యూనిటీ ఫార్మసి కళాశాలలో ఘనంగా వీడ్కోలు కార్యక్రమం



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా రాయగిరి మున్సిపాలిటీ పరిధిలోని యూనిటీ ఫార్మసి కళాశాలలో చదువుతున్న బీఫార్మసీ చివరి సంవత్సరం విద్యార్థులకు శనివారం రోజున ఘనంగా వీడ్కోలు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల కరెస్పాండెంట్ ప్రభాకర్ రెడ్డి ప్రారంభ ఉపన్యాసం చేస్తూ విద్యార్థులు భవిష్యత్తులో ఎలా ఉండాలిని మంచి పేరు ప్రతిష్టలు సంపాదించాలని తల్లిదండ్రులకు కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు నృత్య ప్రదర్శనతో అలరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ గోవర్ధన్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అంపటి శ్రీనివాస్, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సరిత, ఏవో సునీత,రాజీవ్ అమర్నాథ్, అనిత సాహితీ, దివ్య, ప్రియాంక, అమూల్య మౌనిక, తదితరులు పాల్గొన్నారు.

# సిరులు సరే.. బస్సులేవి జిఎం సార్

### -సింగరేణి స్కూల్ బస్సు లేక విద్యార్థుల అవస్థలు
### -సామాజిక కార్యకర్త కర్నె రవి ఆవేదన




**పినపాక /తరంగాలు** మణుగూరు సింగరేణి కాలరీస్ కంపెనీ GMకు, సింగరేణి లాభాల మీద ఉన్న శ్రద్ధమణుగూరు సింగరేణి సంస్థలో చదువుతున్న విద్యార్థులు మీద లేదా అని సామాజిక కార్యకర్త కర్నె రవి ప్రశ్నించారు.విద్యా సంవత్సరం మొదలై నెల రోజులు గడిచినా విద్యార్థులకు బస్సు సౌకర్యం లేకపోవడం సిగ్గు చేటన్నారు. ఈనాటి విద్యార్థులే రేపటి భావి భారత పౌరులు అని స్టేజ్ పై ఉపన్యాసాలు ఇచ్చే మన రాజకీయ నాయకులు సైతం విద్యార్థుల భవిష్యత్ గురించి ఆలోచన చేయకపోవడం దుర్మార్గం అన్నారు. ఒక్కసారి సింగరేణి పాఠశాల కు వేళ్ళీ ఎంత మందో విద్యార్థులు స్కూల్ అటెండ్ రిజిస్టర్ చూసి తెలుసుకొమ్మన్నారు. ఆటో చార్జీలు ఇవ్వలేక ఎంత మంది పేద విద్యార్థులు ఇంట్లోనే ఉంటున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. సోమవారం రోజు బస్సు సౌకర్యం ఏర్పాటు చేయకపోతే, విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని హెచ్చరించారు.

# లోతట్టు ప్రాంతాలు ముంపు కు గురికాకుండా పక్కడ్బందీ చర్యలు







## -వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ జిల్లా బ్యూరో తరంగాలు

వర్షాకాలంలో లోతట్టు ప్రాంతాలు ముంపు కు గురికాకుండా పక్కడ్బందీ చర్యలు తీసుకోవాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జి డబ్ల్యు ఎం సి కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే లతో కలిసి కలెక్టర్ జిడబ్ల్యూఎంసీ పరిధి వరంగల్ లోని భద్రకాళి బండ్ గేట్ వాల్ వియర్, రామన్నపేట పెద్ద మోరీ, కాపువాడ చెరువు, ఏనుమాముల ప్రాంతం చిన్నవడ్డేపల్లి చెరువు తదితర నాలాల ప్రాంతాల లో క్షేత్ర స్థాయి లో పరిశీలించి ముంపు నివారణ నిమిత్తం చేపట్టాల్సిన జాగ్రత్త చర్యలపై బల్దియా, ఇరిగేషన్, ఇంజనీరింగ్ తదితర విభాగాల ఉన్నతాధికారులతో చర్చించి పటిష్టంగా ఎదుర్కోనుటకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూముంపుకు గురయ్యే ప్రాంతాల్లో అవసరం మేరకు పంపులను ఏర్పాటు చేసుకోవాలని, నాలాలలో ఎప్పటికప్పుడు పూడికతీత చేయాలని, నీరు నిల్వ ఉండకుండా కచ్చనాలాలు కొట్టి నీటిని పారద్రోయాలని, ప్రమాదకరమైన ప్రాంతాల వద్ద రక్షణ చర్యలు చేపట్టాలని, నీరు నిల్వ ఉండే ప్రాంతాలలో రైన్ వాటర్ హార్వెస్టింగ్ పిట్స్, ఇంకుడు గుంతలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమాల్లో బల్దియా ఎస్ ఈ కృష్ణారావు సీఎం హెచ్ ఓ డాక్టర్ రాజేష్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరావు బల్దియా, ఇరిగేషన్ డిఈలు రవి కిరణ్, హర్షవర్ధన్ మధుసూదన్ రెడ్డి శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మాపూరం గ్రామంలో చిన్న పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు

### -అంగన్వాడీ కేంద్రంలో టీకాలు వేసిన ఏఎన్ఎం మమత



తరంగాలు ,ఆలేరు ఆర్సీ : యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తిమ్మాపురం గ్రామంలో శనివారం రోజు అంగన్వాడీ కేంద్రంలో చిన్న పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు వేశారు . ఈ సందర్భంగా ఏఎన్ఎం మమత మాట్లాడుతూ చిన్న పిల్లలకు నెల నెల క్రమం తప్పకుండా టీకాలు వేయించాలని అన్నారు . ఎక్కడ వీలుంటే అక్కడ ప్రభుత్వ ఆసుపత్రిలోనే టీకాలు వేయించాలని కోరారు . ఈరోజు మీరు వేయించే టీకాలే రేపటి వారి భవిష్యత్ కి వ్యాధి నిరోధక మందు అని అన్నారు . టీకాలు వేయించకుంటే రక రకాల ఇన్ఫెక్షన్లు పిల్లలకు వస్తాయని వాటిని తట్టుకొనే శక్తి వారికి ఉండదు అని అందుకే సమయానికి టీకాలు వేయించాలని తల్లిదండ్రులను కోరారు . ఈ కార్యక్రమంలో రెండవ ఏఎన్ఎం కృష్ణవేణి , అంగన్వాడీ టీచర్ వైష్ణవి,ఆయా నస్రీన్,పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు .

## నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన రాజ్ కుమార్

పినపాక /తరంగాలు



పినపాక మండలం ఏడూళ్ళ బయ్యారం సబ్ ఇన్స్పెక్టర్ గా రాజ్ కుమార్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఎస్సై మాట్లాడుతూ తన పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు తన వంతు కృషి చేస్తానని అన్నారు. అదేవిధంగా చట్ట వ్యతిరేకంగా ఎవరైనా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గతంలో కరకగూడెం, మణుగూరు, బూర్గంపాడు లో ఎస్సైగా పని చేసిన అనుభవం ఉందని తెలిపారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్ఐ వెంకటప్పయ్య బదిలీల్లో భాగంగా దుమ్ముగూడెం బదిలీ అయ్యారు.

## బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద ఘనంగా నివాళులర్పించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య





తరంగాలు , ఆలేరు ఆర్సీ : స్వాతంత్ర్య సమరయోధులు సంఘ సంస్కర్త దేశానికి విశేష సేవలు అందించిన మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా శనివారం రోజు యాదగిరిగుట్ట పట్టణంలోని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

## పిఈటీ నుండి పిఈడీగా పదోన్నతి పొందిన మధుసూదన్ ను సన్మానించిన మిత్రులు



తరంగాలు ,ఆలేరు ఆర్సీ యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం అమ్మనబోలు గ్రామంలో ఆలేరు మండల పాత మిత్రులు శనివారం రోజు ఆత్మీయ గడసంతుల మధుసూదన్ అమ్మనబోలు గ్రామంలో పిఈటీగా చేసి ప్రమోషన్ పొంది బదిలీపై శారాజీపేట గ్రామానికి పిఈడిగా పదోన్నతి పొంది వెళుతున్నందుకు గాను అమ్మనబోలు గ్రామంలో ఆలేరు ప్రాంత మిత్రులు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మల్లెల శ్రీకాంత్ , ఆలేటి అజయ్, ఆలేటి పాండు, అంగడి ఆంజనేయులు , ఆలేటి స్వామి గార్లు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి బియ్యం అందజేసిన మాజీ సర్పంచ్ శ్రీనివాస్



తరంగాలు ,ఆలేరు ఆర్సీ : యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం చందుపట్ల గ్రామానికి చెందిన చాట్ల ఎల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న వెంటనే వారి ఇంటికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించి మనో ధైర్యాన్ని కల్పించిన చందుపట్ల మాజీ సర్పంచ్ చిన్నం శ్రీనివాస్. అనంతరం మృతుడి కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేసి భవిష్యత్తులో కుటుంబానికి అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో కాంగ్రెసు పార్టీలో చేరిన బిఆర్ఎస్ రైతు విభాగం కార్యదర్శి నాగిళ్ళ కరుణాకర్ రెడ్డి



తరంగాలు ,ఆలేరు ఆర్సీ : యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టలో తెలంగాణ రాష్ట్ర విప్ ఆలేరు అభివృద్ధి ప్రదాత శాసనసభ్యులు బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో ఆలేరు బిఆర్ఎస్ పార్టీ రైతు విభాగం కార్యదర్శి నాగిళ్ళ కరుణాకర్ రెడ్డి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంక్షేమ పథకాలకు ఆకర్షితుడై శనివారం రోజు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డి సి సి అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి హాజరు కావడం జరిగినది. ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి జనగామ ఉపేందర్రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కొండరాజు వెంకటేశ్వరరాజు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎంఏ ఎజాజ్, ఆలేరు ఒకటవ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ చింతల ఫణి సునీత శ్రీనివాస్ రెడ్డి, నాలుగవ వార్డు కౌన్సిలర్ గుత్తా శమంతా రెడ్డి, వల్లెపు ఉప్పలయ్య, తుంగ కుమార్, ఓట్కూరు సురేష్ గౌడ్, మొదలగువారు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



తరంగాలు ఆలేరు ఆర్సీ : యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రానికి చెందిన ఎలిమినేటి దామోదర్ రెడ్డి, అదేవిదంగా పల్లెపహాడ్ గ్రామానికి చెందిన సంధ్య, వెంకటేష్ లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహాయ నిది చెక్కులను సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు అందచేసిన ప్రభుత్వవిప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య . ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు యాస లక్ష్మ రెడ్డి,నాయకులు ముద్దసాని సిద్ధులు,తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేష్ గౌడ్ ,దొంతరబోయిన భాస్కర్,ఏగ్గిరి యాదగిరి,పంజాల నరసయ్య,బొంత అంజయ్య,ఉగ్గే నరేష్,పంజాల చిన్న పెంటయ్య తదితరులు పాల్గొన్నారు

## 24 గంటల్లో కేసును చెస్ చేసిన మిర్యాలగూడ టూ టౌన్ పోలీస్



తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి

మిర్యాలగూడ శుక్రవారం తెల్లవారుజామున 4.30 నిమిషాలకు మిర్యాలగూడకి చెందిన నలుగురు వ్యక్తులు మద్యం సేవించి మిర్యాలగూడ బైపాస్ లోని ఉషారాణి హొటల్ కి పరోటా తినడానికి వెళ్లి, అక్కడ వారు ఇప్పుడే హొటల్ ఓపెన్ చేశాము కొంచెం టైం పడుతుంది అని చెప్పడంతో వారితో గొడవపడి హొటల్ యజమాని అయిన వెంకటేశ్వర రావు ఏ వెంకన్న పై వారందరూ కలిసి వెంకటేశ్వర రావు ను కూరగాయలు కోసే కత్తితో హత్యాయత్నం చేయగా అతని తలపైన తగిలి రక్తగాయం అయినది. అతని ఫిర్యాదు మేరకు మిర్యాలగూడ రెండవ పట్టణ పోలీస్ స్టేషన్లో సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగార్జున కేసు నమోదు చేసి దర్యాప్తు జరిపి అట్టి నలుగురు నిందుతుల లో ముగ్గురు నిందితులైన అయినా 1).నాగెళ్ళ సురేష్, 2).ఇలుగు ఏడుకొండలు, 3).దామర రాంబాబు లను ఈరోజు పట్టుబడి చేసి జుడీషియల్ రిమాండ్ కు పంపించడమైనది. కేసు నమోదైన 24 గంటల లోపల నిందితులను పట్టుకొని రిమాండ్ కు తరలించనైనది. నిందితులను పట్టుకోవడంలో చొరవ చూపిన ఎస్సై రాంబాబు, కృష్ణయ్య లు మరియు కానిస్టేబుల్స్ పి.బాలకృష్ణ, కె.కళ్యాణ్, ఎం.రామకృష్ణ, ఎస్.కె అక్బర్ లను సి.ఐ నాగార్జున అభినందించినారు.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI: TELTEL/2022/83463

# సీఎం క్యాంపు కార్యాలయ ముట్టడిని విజయవంతం చేయాలి

**-నిరుద్యోగ సమస్యల పోరాటానికై బీజేవైఎం మండల నాయకుల పోరాటం.**



తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో శనివారం బీజేవైఎం ఆధ్వర్యంలో మండలం అధ్యక్షులు రంజిత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశం జరిగినది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బిజెవైఎం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నిరుద్యోగుల సమస్యలు పరిష్కారించాలని పోరాటం చేస్తున్న బిజెవైయంకార్యకర్తలపై కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష సాదింపుచర్యలు,మానుకోవాలనిఅట్లాగే గ్రూప్ వన్ ప్రిలిమ్స్ లో 1:100 ప్రకారం క్వాలిఫై చేయాలి.గ్రూప్ 2 గ్రూప్ 3 నోటిఫికేషన్లలో అదనంగా పోస్టులను పెంచాలి. 25 వేల టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీనినిర్వహించాలిప్రస్తుత డీఎస్సీ పరీక్ష తేదీలను పోస్ట్ పోన్ చేసి నూతన తేదీలనుప్రకటించాలి,అన్ని నియామకాల్లో మహిళా అభ్యర్థులకు 33% రిజర్వేషన్ ను కేటాయించాలి,జాబ్ క్యాలెండర్ ను వెంటనే విడుదల చేయాలి. డిమాండ్ చేస్తూ ఈ మేరకు 8వ తేదీన రేవంత్ రెడ్డి క్యాంపు కార్యాలయంని ముట్టడి చేసి విజయవంతం చేయాలని డిమాండ్ చేస్తూ బిజెవైయం కార్యకర్తలు మరియు నిరుద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరుతూపిలుపునివ్వడంజరిగింది. ఈకార్యక్రమంలో బిజెవైయం అసెంబ్లీ కన్వీనర్ బుంగమట్లమహేష్,బిజెవైయం జిల్లా కార్యదర్శి రేగురి అమరెందర్, బిజెవైయం మండల ప్రధాన కార్యదర్శి అమనగంటి శివ, హరీష్,మత్స్యగిరి తదితర నాయకులు పాల్గొన్నారు.

# రుణ మాఫీ రైతులందరికీ వర్తింప చేయాలని డిమాండ్

**-భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా అధ్యక్షుడు కొత్త రామచందర్ యాదవ్.**



తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో శనివారం భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కొత్త రామచందర్ యాదవ్ ఒక పత్రికా ప్రకటనలో రాష్ట్రంలోనిరైతులందరికీ రుణమాఫీ వర్తించే విధంగా చూడాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందుకు రైతులకు ఇచ్చిన రెండు లక్షల రుణమాఫీ రైతుబంధు కౌలు రైతులకు ఇచ్చిన హామీలన్నీనెరవేర్చాలని ఆయనఅన్నారు.రైతులకు ఇస్తామన్న రుణమాఫీ రెండు లక్షల రూపాయలను రైతులందరికీ వర్తించే విధంగా చూడాలని అదేవిధంగా రైతు బంధుని సీజన్లో వేసే విధంగా చూడాలని ఆయన డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చి ఏడు ఎనిమిది నెలలైనా ఇంతవరకు రైతులకు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటీ అమలు కాలేదని అదేవిధంగా భూమి సమస్యలపై ధరణిలో ఏడు ఎనమిది నెలలుగా ఏ ఒక్క పని జరగడంలేదని ఆయన డిమాండ్చేశారు.రైతుల సమస్యలపై రైతులకు ఇచ్చిన హామీలను త్వరగా అమలు చేసి రైతులనుఆదుకోవాలని ఆయన కోరారు.

# ఐకమత్యంగా ఉండి సమస్యలు పరిష్కరించుకోవాలి

**-టి యూ డబ్ల్యూ జె ఎఫ్ ఉమ్మడి వరంగల్ జిల్లా ఉర్దూ వర్కింగ్ జర్నలిస్టు అధ్యక్షులు ఎండి సాజిద్ పాషా,**



వరంగల్ జిల్లా బ్యూరో తరంగాలు

ఉమ్మడి వరంగల్ జిల్లా ఉర్దూ వర్కింగ్ జర్నలిస్టుల అధ్యక్షులు మహమ్మద్ సాజిద్ పాషా ఆధ్వర్యంలో శనివారం గ్రీన్ బావర్చి హోటల్లో వరంగల్ ఈస్ట్ మైనార్టీ ముస్లిం జర్నలిస్టులతో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఉర్దూ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు చర్చకు వచ్చాయి. అనంతరం అధ్యక్షులు సాజిద్ మాట్లాడుతూ ఇలాంటి సమావేశాల వల్ల పరస్పరం ఒకరికి ఒకరు సలహాలు సూచనలు చేసుకుంటూ ఐకమత్యంగా ముందుకు వెళ్ళినట్లయితే సమస్యలు పరిష్కారమవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో టి యూ డబ్ల్యూ జె ఏఫ్ జనరల్ సెక్రెటరీ ఏం ఏ. నయిం, ట్రెజరర్ మహమ్మద్ అమీర్, సలహాదారులు ఇస్మాయిల్ జాబి, ఉప అధ్యక్షులు మహమ్మద్ అక్రం, యండి మునవర్,జాయింట్ సెక్రెటరీ ఫిరోజ్ ఖాన్, రియాజుద్దీన్,ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు ఎండి నయీమ్ పాష, సీనియర్ జర్నలిస్టులు హుస్సేన్ పాషా, అక్తర్ హుస్సేన్, ఎండి మోయిన్, ఫతే ఉల్లా బేగ్, సాదిక్ హుస్సేన్, ఎండి అమీర్, సిరాజుద్దీన్, కార్యవర్గ సభ్యు, ఎండి ముబాషీర్, ఎండి బషీర్, ఎండి బాబర్, ఎండి మో మిన్, ఎండి మాజీద్, ఎండి ఫిరోజ్, ఖాదర్ పాషా, తదితరులు పాల్గొన్నారు

# ప్రతి పౌరుడు విధిగా మొక్కలు నాటాలి

**-గ్రామపంచాయతీ కార్యదర్శి బుస్స శ్రీనివాస్**



తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట:

వర్ధన్నపేట మండలం కట్ర్యాల గ్రామంలో 75 వ వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీ కార్యదర్శి బుస్స శ్రీనివాస్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ మాట్లాడుతూ మానవ మానుగడ కొనసాగాలంటే అడవుల శాతాన్ని పెంచాలని అన్నారు. గ్రామంలోని ప్రతి పౌరుడు విధిగా రెండు మొక్కలు నాటి పెంచాలని గ్రామస్తులకు పిలుపునిచ్చారు. అనవసరంగా చెట్లను నరక కూడదని, వాతావరణంలో కాలుష్యం తగ్గాలంటే చెట్లను పెంచాలని గ్రామస్తులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కారోబార్ తాటికాయల రమేష్, సిబ్బంది తాటికాయల మల్లయ్య, ముత్యాల మహేష్, ఇటికాల మహేష్, మహిళా సిబ్బంది, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల హామీలను ప్రభుత్వం నిలబెట్టుకోవాలి





**-ఇండ్లు లేని వారందరికీ ఇండ్లను మంజూరు చేయాలి.**

**-సిపిఎం కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్.**

తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం

అసెంబ్లీ,పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఎన్నికల హామీలను నిలబెట్టుకోవాలని, ఇండ్లు లేని పేదలందరికీ వెంటనే ఇండ్లను మంజూరు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్,చేశారు. శనివారం మండల పరిధిలోని పులిగిల్ల గ్రామంలో సిపిఎం పోరుబాటకార్యక్రమంసందర్భంగా గ్రామంలో సర్వే నిర్వహించారు గ్రామంలో అనేకమంది పేదలకు సరైన ఇంటి వసతి లేక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీనినిలబెట్టుకోవాలన్నారు పులిగిల్ల గ్రామంలో అనేకమంది పేదలకు నేటికీ సొంత గూడు లేక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం వారందరికీ ఇండ్లను మంజూరు చేసి ఆదుకోవాలని కోరారు అదే విధంగా గ్రామంలో ఇండ్ల పక్కన నుండి పోతున్న పటేల్ కుంట నుండి రాముని చెరువు వరకు గల కాలువకు మరమ్మత్తులు చేపట్టాలని కాలువలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని,చెట్లను తొలగించాలని డిమాండ్ చేశారు అదేవిధంగా రేషన్ కార్డులు లేని కుటుంబాల అందరికీ వెంటనే రేషన్ కార్డులు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి బుగ్గచంద్రమౌళి,సహాయకార్యదర్శిమారబోయిననరసింహ,నాయకులు వడ్డమాని వెంకటయ్య, దొడ్డి యాదగిరి,వేముల అమరెందర్,బొడ్డు రాములు,వేముల ముత్తయ్య,మారబోయిన ముత్యాలు వడ్డమానిమధు,వేముల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం ఎంపీ ఆర్ ఆర్ ఆర్ ను కలిసిన ఐ ఎన్ టి యు సి ఆటో వర్కర్స్ యూనియన్



తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో

ఖమ్మం ఎంపీగా గెలుపొంది ప్రమాణస్వీకారం చేసి మొట్టమొదటిసారిగా జిల్లాకు విచ్చేసిన ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురామ రెడ్డి ని తెలంగాణ స్టేట్ ఆటో వర్కర్స్ యూనియన్ (ఐ ఎన్ టి యు సి)మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా నగర కమిటీ సభ్యులు జిల్లా అధ్యక్షులు సిహెచ్ విప్లవ కుమార్,నగర అధ్యక్షులు జంగిపల్లి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, ఉపాధ్యక్షులు వీరేందర్ రెడ్డి, సహాయ కార్యదర్శి నరసింహారావు, కోశాధికారి నగేష్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎం వెంకట్ నాయుడు, బి సురేష్, కమిటీ సభ్యులు నాగేంద్రబాబు, పాషా, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన దరఖాస్తులలో ఉన్న లోపాలను సరిదిద్దాలి







**-ధరణి అప్లికేషన్స్ త్వరగా పరిష్కరించాలీ**

**-జిల్లా కలెక్టర్ హన్మంత్ కేజెడంగే**

తరంగాలు ,ఆలేరు ఆర్సీ :

యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలో శనివారం రోజు తహసీల్దార్ కార్యాలయం మరియు మండల ప్రజా పరిషత్ కార్యాలయాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ .తహసీల్దార్ కార్యాలయంలో ధరణి అప్లికేషన్స్ త్వరగా పరిష్కరించాలని తహసీల్దార్ ని ఆదేశించారు. అనంతరం ఎంపీడీఓ కార్యాలయంలో అభయ హస్తం ఆరు గ్యారెంటీల పథకం లబ్ది కోసం ప్రజాపాలన కార్యక్రమంలో ప్రజలు అందించిన దరఖాస్తులలో ఉన్న లోపాలను సరిదిద్ది ఆన్లైన్ నమోదు చేయాలని, అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు హనుమంతు కే.జెండగే అధికారులను ఆదేశించారు. శనివారం నాడు తుర్కపల్లి మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఆయన ప్రజా పాలన దరఖాస్తుల నమోదు ప్రక్రియను పరిశీలించారు. ప్రజాపాలన దరఖాస్తులను జాగ్రత్తగా భద్రపరచాలని, రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. వీరి వెంట మండల అభివృద్ధి అధికారి ఝాన్సీ లక్ష్మీబాయి, సిబ్బంది ఉన్నారు.

# ఖమ్మాన్ని అభివృద్ధిలో ఆదర్శంగా నిలుపుతా

**-జిల్లా మంత్రుల సహకారంతో సమస్యలు పరిష్కరిస్తా**
**-జిల్లాకు యునివర్సిటీ కోసం కృషి చేస్తా**
**-కొత్తగూడెం విమానాశ్రయం, సింగరేణి,స్పాంజ్ ఐరన్,కొరకు కేంద్ర మంత్రులతో చర్చిస్తా**
**-ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి**




**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం:** ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ప్రజా సమస్యలు పరిష్కరించి, తన అవకాశం మేరకు అభివృద్ధి చేసి ఆదర్శంగా నిలుపుతానని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి అన్నారు. పార్లమెంటులో ప్రమాణ స్వీకారం చేశాక, తొలి సమావేశాల అనంతరం మొదటిసారి జిల్లాకు విచ్చేసిన ఎంపీ తొలుత నగరంలోని కాంగ్రెస్ జిల్లా కార్యాలయానికి వెళ్లారు. అక్కడ పార్టీ జిల్లా అధ్యక్షులు పువాళ్ళ దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు సాదర స్వాగతం పలికి, ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ రఘురాంరెడ్డి మాట్లాడుతూ.. ఉప ముఖ్యమంత్రి భట్టి , మంత్రులు తుమ్మల, పొంగులేటి సారధ్యంలో పనిచేస్తానని అన్నారు.

**-భారీ మెజారిటీ అందించిన ప్రజలకు పాదాభివందనం**

తనకు అఖండ మెజారిటీ అందించిన ఉభయ జిల్లాల ప్రజలకు శిరస్సు వంచి వారికి పాదాభివందనం చేస్తున్నానని చెబుతూ.. కృతజ్ఞతలు తెలిపారు. అత్యధికంగా ఖమ్మం నియోజకవర్గం లో 86వేల మెజారిటీ వచ్చిందని, ప్రతి నియోజకవర్గంలో కూడా 60 వేల మెజారిటీ అందించి ప్రజలు తనకు గురుతర బాధ్యతను అప్పగించారని ఆనందం వ్యక్తం చేశారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తానని అభయమిచ్చారు.

**-పాలేరును పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుదాం**

రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి గతంలో పాలేరులో పలు అభివృద్ధి పనులు చేశారని.. ఆమె సహకారంతో పర్యాటక కేంద్రంగా మలిచేందుకు కృషి చేస్తానని ఎంపీ రఘురాం రెడ్డి అన్నారు. ఈ విషయంపై తాజాగా చర్చించామని, ఇతర పెండింగ్ పనులన్నీ పూర్తి చేస్తామని అన్నారు.

**-జిల్లాకు యూనివర్సిటీ.. కొత్తగూడెంలో విమానాశ్రయంపై ముందడుగు**

ఖమ్మం జిల్లాకు ప్రత్యేక యూనివర్సిటీ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ఎంపీ అన్నారు.అలాగే కొత్తగూడెంలో విమానాశ్రయం ప్రాజెక్టు అనేక ఏళ్లుగా పెండింగ్లో ఉందని.. ఈ అంశంపై ఇటీవల మంత్రి పొంగులేటి కదలిక తెచ్చారని, అది పూర్తి చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. స్పాంజ్ ఐరన్, మిగతా మూతపడిన పరిశ్రమలు తెరిపించేందుకు చర్చిస్తానన్నారు. పెండింగ్ ప్రాజెక్టులు, కీలక అంశాలపై సంబంధిత కేంద్ర మంత్రులను కలిసి పూర్తి చేయించేందుకు కృషి చేస్తానని ఎంపీ అన్నారు.

**-రాహుల్ గాంధీ నేతృత్వంలో ముందుకు**

తాము కేంద్ర ప్రభుత్వానికి శత్రువులం కాదని, దేశాభివృద్ధికి కచ్చితంగా సహకరిస్తామని తమ నేత రాహుల్ గాంధీ పార్లమెంట్లో ప్రకటించారని ఎంపీ రఘురాంరెడ్డి గుర్తు చేశారు. విపక్షంగా తమను దూరం పెట్టొద్దని, ప్రజా సమస్యలపై చర్చించేందుకు సమాన అవకాశం ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. రాహుల్ గాంధీ నేతృత్వంలో ప్రజల పక్షాన ముందుకు సాగుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీలు బాలసాని లక్ష్మీనారాయణ, పోట్ల నాగేశ్వరరావు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, ఐ ఎన్ టి యు సి నేత కొత్తా సీతారాములు, నాయకులు ఐలూరి వెంకటేశ్వర రెడ్డి, బాలగంగాధర్ తిలక్, వడ్డెబోయిన నరసింహారావు, హుస్సేన్, మలీదు వెంకటేశ్వర్లు, బొందయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉపముఖ్యమంత్రి భట్టి కి, ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కి కృతజ్ఞతలు

**-మండల కాంగ్రెస్ పార్టీ కమిటీ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇంటర్నేషనల్ స్కూల్స్ నిర్మాణం ప్రతి నియోజకవర్గంలో ఏర్పాట చెయ్యాలని మేనిఫెస్టోలో పెట్టింది. దానికి అనుగుణంగా పైలెట్ ప్రాజెక్టుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గంలో, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు నియోజకవర్గం లో,అదేవిధంగా వైరా నియోజకవర్గంలో కూడా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ చొరవతో ఇక్కడకు రావడం జరిగింది దానికి కావలసిన స్థలాన్ని గతంలో ఉన్న కెవిసిఎం డిగ్రీ కళాశాలను తీసుకోవాలని నిర్ణయించినారు.ఈ స్థలాన్ని ప్రభుత్వానికి అందజేసిన యాజమాన్యంతో ఎంతో కృషిచేసి తీసుకొచ్చిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ కి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలుపుతూ శనివారం స్థల ప్రాంగణాన్ని మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో పరిశీలించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దాసరి డానియల్, పాలేటి నరసింహారావు, పొదిల హరినాథ్, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పమ్మి అశోక్, బోళ్ళ గంగారావు, మట్టూరి కృష్ణారావు, మచ్చ బుజ్జి, కర్నాటి హనుమంతరావు, చప్పిడి వెంకటేశ్వరరావు, పువ్వాళ్ళ రాము, అది ఆనందరావు, బండారు నాగరాజు, తుళ్ళూరు శరత్ చౌదరి, తోటకూర వీరబాబు, మరికంటి శివ, తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేయాలి

**-రాష్ట్ర అటవీ సంరక్షక అధికారి ప్రియాంక వర్గీస్**



**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరు తమ వంతు కృషి చేయాలని రాష్ట్ర అటవీ ముఖ్య సంరక్షణ అధికారిణి ప్రియాంక వర్గీస్ అన్నారు. శనివారం స్థానిక మహిళా డిగ్రీ కళాశాలలో 75వ వన మహోత్సవం పురస్కరించుకుని అటవీ ముఖ్య అధికారిణి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మొక్కలు మానవాళి మనుగడకు ఎంతో ముఖ్యమని తెలిపారు. పచ్చని ఖమ్మం జిల్లా,పచ్చని తెలంగాణ కు మనం ప్రతినబూనాలన్నారు.వాన మహోత్సవంలో అన్ని వర్గాలను భాగస్వామ్యం చేసి, విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాకు ఈ వన మహోత్సవంలో భాగంగా 31.06 లక్షల మొక్కలు నాటుటకు ప్రభుత్వం లక్ష్యం ఇచ్చిందన్నారు. ఇట్టి లక్ష్యాన్ని వివిధ శాఖల ద్వారా సాధించుటకు ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. మొక్కలు నాటాలని, నాటిన మొక్కలను సంరక్షించాలని అటవీ అధికారి అన్నారు.ఈ సందర్భంగా అటవీ బీట్ అధికారి వి.సాంబయ్య అడవుల్లో పెరిగే చెట్ల విత్తనాలను ప్రదర్శించి, అటవీ ఉత్పత్తులు, వాటి ప్రయోజనాలపై అధ్యాపకులు, విద్యార్థినులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పద్మశ్రీ వనజీవి రామయ్య దంపతులు, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. జి. పద్మావతి, అటవీ అభివృద్ధి అధికారిణి మంజుల, నగరపాలక సంస్థ సహాయ కమీషనర్ సంపత్,కళాశాల అధ్యాపకులు,ఫారెస్ట్ రేంజ్ అధికారులు,బీట్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కిషన్ పుర శ్రీ చైతన్య విద్యార్థుల ప్రాజెక్టుకు నాసా అవార్డు



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి** హనుమకొండ కిషన్ పురలోని శ్రీ చైతన్య విద్యార్థుల ప్రాజెక్టుకు నాసా అవార్డు అస్ట్రో అనే ప్రాజెక్టులో భాగంగా అంతరిక్షంలో కాలనీల నిర్వహణ అనే అంశంపై బాలా త్రిపుర సుందరి,సాయి,కీర్తి,సహస్ర,నూహా,హాని,లక్ష్మి గాయత్రి, హృతిక,అజ్లాన్ పాషా,సమర్పించిన ప్రాజెక్టుకు ప్రపంచస్థాయిలో మూడవ బహుమతి లభించిందని ప్రిన్సిపాల్ సీమ తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ నేషనల్ స్పేస్ సొసైటీ,నాసా, ఎయిమ్స్ రీసెర్చ్ సెంటర్ సంయుక్తంగా ప్రపంచవ్యాప్తంగా ఈ పోటీలను నిర్వహిస్తాయని తెలిపారు.ఆరు నుంచి పన్నెండవ తరగతి విద్యనభ్యసించే విద్యార్థులు అర్హులని పేర్కొన్నారు. పోటీలకు పంపిన ప్రాజెక్టులను దేశంలోని ఏరోస్పేస్ నిపుణులు పరిశీలిస్తారని తెలిపారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమములో కోఆర్డినేటర్ శివ కోటేశ్వరరావు ఏజీఎం రాజేశ్వర్ రెడ్డిలుసంయుక్తంగా విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసి విద్యార్థులను అభినందించారుఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ శ్రీధర్,అకాడమిక్ డైరెక్టర్ శ్రీవిద్య,ఏజీఎం రాజేశ్వర్ రెడ్డి,కోఆర్డినేటర్ శివకోటేశ్వరరావు, ప్రిన్సిపల్ సీమ,అకాడమిక్ డీన్ ప్రవీణ్,సి బ్యాచ్ ఇంచార్జ్ చంద్రకాంత్,ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# తెరుచుకోని అజ్మీర్ తండా ప్రాథమిక పాఠశాల

**-ఈ పంతుళ్ళకు మే నెల ఉన్నట్టున్నదేమో**




**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం జిల్లా :** తిరుమలాయపాలెం మండలం లోని జల్లేపల్లి స్కూల్ పరిధిలోగల అజ్మీర తండా గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో పిల్లలు చదువుతున్నప్పటికీ శనివారం నాడు ఉదయం 11 గంటల వరకు కూడా అజ్మీర తండా స్కూలు తలుపులు తెరవలేదు జిల్లాలో టీచర్ల బదిలీలు ముమ్మరంగా జరుగుతున్నప్పటికీ సింగిల్ టీచర్ ఉన్న పాఠశాలలో మరొక టీచర్ వచ్చి జాయిన్ అయ్యేదాకా అక్కడ టీచర్ రిలీవ్ కావొద్దు అనేది కలెక్టర్ ఆదేశం,ఎట్టి పరిస్థితుల్లోనూ పని దినాలలో స్కూలు తెరవకుండా ఉండకూడదు. స్కూల్లో టీచర్ ఉన్నట్లయితే నూతన ఎన్రోల్ మెంటు ఎక్కువగా ఉంటుంది. బడిబాట కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గ్రామంలో పిల్లల తల్లిదండ్రుల ఇండ్లకు వెళ్లి మన స్కూల్లో పిల్లల్ని చేర్పించినట్లయితే పిల్లలకు మంచి చదువు చెప్తామని భరోసా కల్పిస్తారు. బదిలీ అయిన టీచర్లు, మరొక టీచర్ స్కూల్లో జాయిన్ అయ్యేదాకా! రిలీవ్ కాకూడదని జిల్లా అధికారులు, విద్యాధికారులు ఆదేశిస్తున్నప్పటికీ ఆదేశాలు పక్కన పెట్టి వారికున్న పలుకుబడి పరిచయాలతోనే రిలీవై వెళ్లిపోతున్నారు. దీనివలన ప్రభుత్వ స్కూల్లు తెరుసుకోవడం లేదు. చదువుకునే పేద పిల్లలు, దివ్యాంగ విద్యార్థులు బాగా నష్టపోతున్నారు. స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో ఉన్న పాఠశాల సింగిల్ టీచర్ అత్యవసర పరిస్థితులలో సెలవు పెట్టాల్సి వస్తే ఎంఈఓ లేదా స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎంకు తెలియపరిచినట్లైతే ఆ స్కూలు మూతపడకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసే అధికారం వారికి ఉన్నది. కానీ అజ్మీర తండా స్కూలు విషయంలో ఎంఈఓ గానీ, స్కూల్ హెచ్ఎం గాని పట్టించుకోకపోవడం వలన స్కూలు తెరువలేదనీ గ్రామస్తులు వాపోతున్నారు. ఇలాగైతే ప్రభుత్వ స్కూల్లు బలోపేతం ఎలా అవుతాయని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. టీచర్ ఎప్పుడొస్తారో తెలియదు? ఎప్పుడు రారో తెలవదు? ఇలాంటి స్కూల్లలో పిల్లల్ని చదివిస్తే పిల్లలకు చదువు ఎలా వస్తుందని గ్రామస్తులు విచారణ వ్యక్తం చేస్తున్నారు.

# ఖమ్మంలో తెలంగాణ రాష్ట్ర స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలు ప్రారంభం

**-నిర్వహణ ఖమ్మం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్**




**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో** ఖమ్మం:ఈరోజు రేపు అనగా జూలై 6,7 తేదీలలో తెలంగాణ 10వ రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలు సీనియర్ విభాగాలు ఖమ్మం టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్ లో శనివారం హట్టహాసంగా ప్రారంభమయ్యాయి.మహిళల మరియు పురుషుల విభాగాలలో ఈ పోటీలు నిర్వహించబడతాయి.ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ప్రముఖ కాంగ్రెస్ నాయకులు తుమ్మల యుగంధర్, చివరి రోజున ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రానున్నారు. ఈ విభాగాలలో ఫలితాలు రేపు సాయంత్రం అనగా ఏడో తారీకు సాయంత్రం వెల్లడిస్తారు. ఖమ్మం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ క్రీడాకారులకు, అతిధులకు అన్ని ఏర్పాట్లు చేశారు. రాష్ట్ర నలుమూలల నుండి పవర్ లిఫ్టింగ్ విభాగాల క్రీడాకారులు పోటీలలో పాల్గొనుటకు సిద్ధంగా ఉన్నారు.ఈ కార్యక్రమంలో పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జిల్లా సెక్రటరీ సిహెచ్ మనోజ్ కుమార్,తదితరులుపాల్గొన్నారు.

# జెడ్పీ ప్రత్యేక అధికారిగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ సత్య శారదా

**-కలెక్టర్కు పూలమొక్కను అందిస్తున్న జెడ్పీసీఈఓ**



**వరంగల్ జిల్లా బ్యూరో తరంగాలు** వరంగల్ రూరల్ జిల్లాపరిషత్ ప్రత్యేక అధికారిగా వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.జెడ్పీ చైర్మన్ల పదవీ కాలం గురువారంతో ముగిసింది. ఈ సందర్భంగా అన్ని జిల్లా పరిషత్లకు ప్రత్యేక అధికారు లుగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేసింది.వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదాకు వరంగల్ రూరల్ జిల్లా పరిషత్ పాలక వర్గానికి ప్రత్యేక అధికారిగా నియమించగా ఆమె బాధ్యతలు చేపట్టారు. జిల్లా పరిషత్ సీఈఓ రామిరెడ్డి, జిల్లా పరిషత్ అధికారులు సత్య శారదా ను కలిసి పూలమొక్కను అందజేశారు.

# ఎంజీఎం ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద







-విధులకు గైరుహజరైన వైద్యులకు షో కాజ్ నోటీసులు జారీ
-ముందస్తుగా హాజరు రిజిస్టర్లో సంతకం చేసిన డాక్టర్ ను సస్పెన్షన్ కు సిఫారసు

వరంగల్ జిల్లా బ్యూరో తరంగాలు

ఎంజీఎం ఆసుపత్రిలో నాణ్యమైన వైద్యం అందించి పేద ప్రజలకు అండగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు.శనివారం జిల్లా కేంద్రంలోని ఎంజీఎం ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనఖీ చేశారు. ఆసుపత్రిలోని ఓ పి జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్, జనరల్ సర్జరీ, సైక్రియాటిక్, న్యూ మేల్ సర్జికల్ వార్డ్, ఇంటెన్సివ్ కేర్ సర్జికల్ యూనిట్, పిల్లల ఐసియు, పిఐసియు, ఎస్ ఎన్ సియు, సెంట్రల్ ల్యాబ్, రేడియాలజీ, ఎమర్జెన్సీ క్యాజువాలిటీ తదితర విభాగాలను కలెక్టర్ స్వయంగా పరిశీలించి ఆయా వార్డుల్లో అందిస్తున్న సేవలు రోగులను అడిగి తెలునుకున్నారు.ఓపి సేవలు, ఆన్లైన్ రిజిస్ట్రేషన్ లను పరిశీలించారు. రోజుకు ఎన్ని ఓపిలను చూస్తున్నారు, ఆసుపత్రిలో పేషెంట్లకు శుభ్రమైన తాగునీరు అందిస్తున్నారా అని తెలుసుకున్నారు. ల్యాబ్ విభాగాన్ని తనిఖీ చేసి దయాగ్నొస్టిక్స్ పరీక్షల రికార్డులను కలెక్టర్ పరిశీలించారు. ఐసీయూ, వెంటిలేటర్లకు సంబంధించిన పరికరాలపై కలెక్టర్ ఆరా తీశారు.ఆసుపత్రి రికార్డులను పరిశీలించి సిబ్బంది గురించి ఆరా తీశారు. సరైన సమయానికి సిబ్బంది వైద్యులు హాజరై వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆసుపత్రులు అవసరమయ్యే మందులు ఇతర సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అలాగే చిన్న పిల్లల విభాగానికి కూడా కలెక్టర్ తనిఖీ చేసి చిన్నపిల్లలకు వైద్య సేవలు ఎలా అందుతున్నాయా అని నేరుగా పిల్లల తల్లిదండ్రులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు ఆసుపత్రి పరిసరాలను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచాలన్నారు.డెంగ్యూ ఇతర వ్యాధుల పట్ల అప్రమత్తమై పేషెంట్లకు ఇబ్బంది కలగకుండా సేవలుఅందించాలని సూచించారు.అనంతరం విభాగాల అధికారులు, ఇంజనీరింగ్ అధికారులతో జరిగిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎం జి ఎం పై ప్రత్యేక దృష్టి సారించారని అన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. విధి నిర్వహణలో సమష్టిగా పనిచేసే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షనే దేయంగా అంకితభావంతో వైద్య సేవలు అందించాలన్నారు.డాక్టర్లు, సిబ్బందిపై పర్యవేక్షణ , సమన్వయం లోపంనకు గల కారణాలు తెలుపాల్సిందిగా కోరుతూ ఎం జి ఎం సూపరింటెండెంట్ ను సంజాయిషీ కోరారు.జులై నెలలో హాజరు రిజిస్టర్ లో ముందస్తుగానే మొత్తం నెల రోజులు సంతకం చేసిన డాక్టర్ ను సస్పెండ్ చేయాలని డి ఎం ఈ కు సిఫారసు చేయడం జరిగిందన్నారు. అన్ని విభాగాల హాజరు రిజిస్టర్ బయోమెట్రిక్ అటెండెన్స్ పరిశీలించి, గైరుహజరైన డాక్టర్లు సిబ్బందికు షో కాజ్ తాఖీదులు జారీ చేశామన్నారు.కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీఓ కృష్ణవేణి, ఎం జి ఎం సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్, ఆర్ ఎం ఓ మురళి, శ్రీనివాస్, అన్ని విభాగాల హెచ్ ఓ డి లు, తదితరులు పాల్గొన్నారు.అనంతరం డి ఎం ఈ డాక్టర్ వాణి తో కలసి కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ఆసుపత్రి హెచ్ ఓ డి లతో సమావేశమై నేటి ఆకస్మిక తనిఖీలో గుర్తించిన అంశాలు, లోపాలపై వివరించి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా డి ఎం ఈ ను కలెక్టర్ కోరారు.

# తెలంగాణ ధిక్కార స్వరం మాజీ మంత్రి స్వర్గీయ దాస్యం ప్రణయ్ భాస్కర్

-ప్రణయన్న అంటే పిలిచే పేరు మాత్రమే కాదు!
-ప్రణయన్న జ్ఞాపకంగా తలచుకుంటున్న నా కుటుంబ సభ్యులకు జీవితాంతం ఋణపడి ఉంటా
-ఆయన ఏకైక రాజకీయ వారసుడిగా గర్విస్తున్న
-తన ఆశయాలను నెరవేర్చేందుకు అందివచ్చిన ప్రతి అవకాశాన్ని వినియోగించుకుంటా
-ప్రణయ్ భాస్కర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం, రక్తదాన శిబిరం, పండ్ల పంపిణీ కార్యక్రమాలు
-యువనేత జీ.డబ్ల్యూ.ఎం.సి 60వ డివిజన్ కార్పొరేటర్ డా.దాస్యం అభినవ్ భాస్కర్





తరంగాలు/హన్మకొండ ప్రతినిధి

తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రదాత స్వర్గీయ దాస్యం ప్రణయ్ భాస్కర్ వర్ధంతి, జయంతి వేడుకలు శనివారం నగరంలోని అభిమానులు, ఆప్తుల నడుమ అట్టహాసంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ఆయన సతీమణి సబిత భాస్కర్, కుమారుడు 60వ డివిజన్ కార్పొరేటర్ డా.దాస్యం అభినవ్ భాస్కర్ తో పాటు ఇతర కుటుంబ సభ్యులు పాల్గొని తమ నివాసంలో ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం సుబేదారి ప్రణయ్ మార్గ్ లో వడ్డేపల్లి గ్రామ పెద్దలు, ప్రజలు, యువతతో కలిసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం 31వ డివిజన్ శాయంపేటలో ప్రభుత్వ పాఠశాలలో ప్రణయన్న యాదిలో ఐదుగురు విద్యార్థినులకు 40వేల విలువగల సైకిళ్లను అభినవ్ భాస్కర్ అందించారు. అదేవిధంగా రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకులో ప్రణయ్ భాస్కర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న బ్లడ్ క్యాంపును సందర్శించి రక్త దాతలను అభినందించి, సర్టిఫికెట్లు అందించారు. అనంతరం ప్రణయ్ భాస్కర్ ప్రస్థానంపై యువ రచయిత, బిఆర్ఎస్వి నేత పిన్నింటి విజయ్ కుమార్ రాసిన " జన హృదయ నేత ప్రణయ భాస్కరుడు" అనే శీర్షికన రాసిన వ్యాసాన్ని ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం హనుమకొండ చౌరస్తాలో అన్నదానం, కుమార్పల్లి మార్కెట్లో అల్పాహారం కార్యక్రమంలో అభినవ్ పాల్గొని ప్రజలకు వడ్డించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒకవైపు ప్రజా, కార్మిక నేతగా అనునిత్యం ప్రజల్లో అంటూ ప్రజా బంధువుగా పేరొందిన ప్రణయన్న... మరోవైపు ఆంధ్రా రాష్ట్రంలో తెలంగాణ నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రిగా తెలంగాణ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయం పట్ల " అనాడు అసెంబ్లీ వేదికగా జై తెలంగాణ అని గర్జించి " తన పదవి త్యాగానికి సిద్ధపడి మలిదశ ఉద్యమానికి స్ఫూర్తిగా నిలిచిన మహానేత బిడ్డగా నేను గర్విస్తున్నాననీ ఆయన అన్నారు. ఇంత గొప్పగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించిన ప్రణయన్న కుటుంబ సభ్యులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

## గురుకుల హాస్టల్లో బీర్లు తాగుతున్న మహిళా ప్రిన్సిపాల్




సూర్యాపేట తరంగాలు

హాస్టల్లో కేర్ టేకర్తో కలిసి ప్రిన్సిపాల్ శైలజ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతుంది.. బీర్లు తాగుతోంది. బాలెంల సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల హాస్టల్లో రాత్రిళ్లు గదుల్లో ప్రిన్స్ పాల్ శైలజ మరియు కేర్ టేకర్ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని మద్యం కూడా సేవిస్తున్నారని అడిగితే డిగ్రీ విద్యార్థినులు చూడకుండా తమను కొడుతుందని నిరసన తెలిపారు.విద్యార్థినుల నిరసనతో సూర్యాపేట జిల్లా బాలెంల సాంఘీక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో ఉద్రిక్తత ఏర్పడింది.

## ఘనంగా శామ ప్రసాద్ ముఖర్జీ జయంతి



కుత్బుల్లాపూర్ తరంగాలు

ఈరోజు జన్ సంఘ్ పార్టీ వ్యవస్థాపకులు శామ ప్రసాద్ ముఖర్జీ జన్మదిన కార్యక్రమం గాజులరామారం చౌరస్తాలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రానికి ముఖ్య అతిథులుగా బిజెపి నాయకులు గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ పెద్దలు రావుల శేషగిరి హాజరవడం జరిగింది. శామ ప్రసాద్ ముఖర్జీ త్యాగాలని గుర్తు చేస్తూ వారికి నివాళి అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సాయినాథ్ నేత రాష్ట్ర యువ మోర్చా మీడియా కన్వీనర్ రేవతి రెడ్డి జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పి శ్రీనివాస్ రెడ్డి జిల్లా ఓబీసీ మోర్చా స్పోకెన్ పర్సన్ శ్రీనివాసరావు డివిజన్ యువమోర్చా అధ్యక్షులు నవీన్ ఉపాధ్యక్షులు జయప్రకాష్ రెడ్డి ఓబీసీ మోర్చా డివిజన్ అధ్యక్షులు లక్ష్మణ్ రాజు గోవర్ధన్ శివానంద్ ప్రభాకర్ మురళి కృష్ణ,ప్రభాకర్, భరత్ , మనీష్, మహేందర్ రెడ్డి , ప్రసాద్ తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య సమరయోధులు భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి



నిజాంపేట్ తరంగాలు

నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో సాయి నగర్ లో మాజీ ఉపప్రధాని, స్వాతంత్ర్య సమరయోధుడు శ్రీ బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా వారి విగ్రహానికి డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్,ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్,20వ డివిజన్ కార్పొరేటర్ బాలాజీ నాయక్ పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు.డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరుగని కృషి చేసిన సంఘ సంస్కర్త, స్వాతంత్ర్య సమరయోధులు, భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ అన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సాంబశివరెడ్డి, జలగం చంద్రయ్య,నిరుడు యాదగిరి, దశరథ్,మంజునాథ్,కుమార్ రెడ్డి,నాయకులు కురుమూర్తి,నర్సింగ్ రావు,బలరామ్,రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నాయకులు కాటిక నరేష్ కుమారుడి జన్మదిన వేడుకలు

తలకొండపల్లి తరంగాలు



ఈరోజు తలకొండపల్లి గ్రామ వాస్తవ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కాటిక నరేష్ కుమారుడి జన్మదిన వేడుకలు లో పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో BRS తలకొండపల్లి వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ గట్టు ఇప్పలపల్లి గ్రామ అధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి శివకుమార్ గౌడ్ శ్యామల రాహుల్ సయ్యద్ జహంగీర్ రఘు విజయ్ తదితరులు పాల్గొనడం జరిగింది

## శ్యామ ప్రసాద్ ముఖర్జీ ఆశయాలను కొనసాగిస్తాం

### -ఎంపీ ఈటెల



**కుత్బుల్లాపూర్ తరంగాలు**

జన్ సంఘ్ పార్టీ వ్యవస్థాపకులు శామ ప్రసాద్ ముఖర్జీ జయంతి కార్యక్రమం కొంపల్లి మున్సిపాలిటీ 12వ వార్డ్ ఎన్సీఎల్ కాలనీ పార్క్ లో కుత్బుల్లాపూర్ అసెంబ్లీ కోకన్వీనర్ శివాజీ రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రానికి ముఖ్య అతిథులుగా మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్,మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు డాక్టర్ మల్లారెడ్డి, కార్పొరేటర్ రావుల శేషగిరి హాజరవడం జరిగింది. శామ ప్రసాద్ ముఖర్జీ త్యాగాలని గుర్తు చేస్తూ వారికి నివాళి అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గిరివర్ధన్, అసెంబ్లీ కన్వీనర్ జెకె శేఖర్ యాదవ్ జిల్లా ఉపాధ్యక్షులు రాజారెడ్డి జరిగే శేఖర్ ముదిరాజ్ డివిజన్ అధ్యక్షులు సాయినాథ్ నేత, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పి శ్రీనివాస్ రెడ్డి, రచ్చ చక్రధర్ శివానంద్ , జగదీష్ గుప్తా బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన రామ్ వర్ధంతి

### -వేడుకల్లో కోలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ తరంగాలు**

నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి ఘూనా నివాళులు అర్పించిన నియోజకవర్గం ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి అట్టడుగు వర్గాల అభివృద్ధి కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు బాబూ జగ్జీవన్ రామ్.స్వాతంత్ర్య సమరయోధుడిగా, కేంద్రమంత్రిగా,దేశ ఉపప్రధానిగా దేశానికి ఆయన అందించిన సేవలు చిరస్మరణీయం. ఆయన జీవితం అందరికీ ఆదర్శనీయం అని తెలిపారు.

## కేయూ ఈసీ మెంబర్ గా చిర్ర రాజు

### -ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు బూర అశోక్ గౌడ్.



**తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట:**

ప్రముఖ విద్యావేత్త, గౌడ అఫిషియల్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు,సామాజిక వేత్త డాక్టర్ చిర్ర రాజు గౌడ్ ను కాకతీయ విశ్వవిద్యాలయం ఈసీ మెంబర్ గా నియమించడం పట్ల తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గౌడ్ లు హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నారని జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు బూర అశోక్ గౌడ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.భవిష్యత్ లో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా గౌడ్ లు కాంగ్రెస్ పార్టీ కి విశ్వాసంగా ఉంటామని పెర్కొన్నారు. ఈ సందర్భంగా చిర్ర రాజు నియామకానికి సహకరించిన వర్ధన్నపేట శాసన సభ్యులు కె.ఆర్ నాగరాజుకి, వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి కి, గౌరవ ముఖ్యమంత్రి రెవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

## ఇల్లందలో బాబు జగ్జీవన్ రాం వర్ధంతి వేడుకలు..



**తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట**

మండలం ఇల్లంద గ్రామంలో బాబు జగ్జీవన్ రాం 38 వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఇల్లంద గ్రామంలో గల జగ్జీవన్ రాం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల టీ అర్ యస్ పార్టీ అధ్యక్షులు తూళ్ళ.కుమారస్వామి,దేవస్థాన మాజీ చైర్మన్ ఏరుకొండ.వేణుగోపాల్ రావు, పిట్టల.రాజు, జోగుల.కుమారస్వామి, అందే.కృష్ణమూర్తి, తాండ్ర.రాజేందర్, మంద.శ్రీకాంత్,పొన్నాల.పరుషరాములు, చిన్నపేల్లి.శ్రీకాంత్,తాండ్ర.బాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రాం వర్ధంతి వేడుకలు



**తరంగాలు ప్రతినిధి/ వర్ధన్నపేట**

భారతదేశ మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగజీవన్ రామ్ వర్ధంతిని పురస్కరించుకొని తెలంగాణ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ జంక్షన్ లో బాబు జగజీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య, నేషనల్ వుమెన్ రైట్స్ వరంగల్ జిల్లా ప్రెసిడెంట్ కంజర్ల రవికుమార్, వరంగల్ జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కంజర్ల మహేష్ ,యాదవ సంఘం జిల్లా నాయకులు మామూళ్ల చేన్నయ్య ,కాంగ్రెస్ పార్టీ మాజీ మండల పార్టీ అధ్యక్షులు జక్కి శ్రీకాంత్ , ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మల్లెపాక సమ్మయ్య, మండల నాయకులు చంద్రమౌళి వివిధ సంఘాల నాయకులు ఆరోగ్యం జంగం, కుమార్, బర్ల బలరాం, దోమల చింటూ, యాదవ సంఘం నాయకులు నవీన్, కొండేటి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు

## గ్రేటర్ వరంగల్ నగరంలో ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి.

# తిరుమల్ రావు కమిషన్ అమలు చేయాలి

### -కే వి పి ఎస్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్ డిమాండ్



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**

శనివారం రోజు కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా విద్యాధికారి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సరైన సౌకర్యాలు నాణ్యమైన విద్య కోసం అనేకమంది ఎస్సీ ఎస్టీ దళిత వెనుకబడిన తరగతులకు సంబంధించిన తల్లిదండ్రులు ఎంతో ఆశతో పిల్లల భవిష్యత్తు కోసం ప్రైవేట్ యాజమాన్యాలు పాఠశాలల ప్రారంభంలో అనేక రకాల రాయితీల పేరుతో తల్లిదండ్రులని ఆకర్షితులను చేస్తూ ప్రతి సంవత్సరం జూన్ మాసం ప్రారంభంలో అడ్మిషన్స్ వ్యాపారానికి తమకు తగినంత విద్యార్థులని తమ స్కూళ్లలో చేర్చుకుంటున్నారు ఆ తర్వాత ఫీజుల పేరుతో తల్లిదండ్రులని మానసికంగా శారీరకంగా పిల్లలు ఇబ్బందులు పడే విధంగా ప్రతి యజమాన్యం మొండి వైఖరిని అవలంబిస్తుంది ఎన్నిసార్లు ప్రభుత్వ యంత్రాంగానికి తెలియపరిచిన వారి పట్ల ఎలాంటి చర్యలు చేపట్టడం లేదు ఎస్సార్, షైనీ, తేజస్వి, గ్రీన్ ఉడ్, నారాయణ,శ్రీ చైతన్య, లాంటి స్కూళ్లలో ఫీజులు బకాయిలు ఉన్నాయని సంవత్సరాల తరబడి తల్లిదండ్రులను అడగ కుండా అడిగినా తల్లిదండ్రులు కరోనా సమయం లాంటి పరిస్థితులలో రోజువారి పని దొరకక ప్రైవేటు ఉద్యోగాలు లేక అనేక రకాల ఇబ్బందులకు గురైన పరిస్థితి ప్రభుత్వ మే కరోనా సమయంలో ఫీజులు తల్లిదండ్రుల దగ్గర మినహాయించడం జరిగింది. అయినా కూడా ఎస్సార్ లాంటి యజమాన్యం ఫీజుల బకాయిలు చెల్లిస్తేనే మళ్లీ పాఠశాలకి అనుమతిస్తామని అలాగే పదవ తరగతి అయిపోయిన విద్యార్థులకు టిసి ఇవ్వకపోవడం వల్ల పై చదువులకు అనేక రకాల ఆటంకాలకు గురవుతున్నారు కాబట్టి వెంటనే ప్రభుత్వ పాఠశాలలో స్టడీ సర్టిఫికెట్స్ టి సి చిన్న చిన్న సమస్యలకు అనేక రకాలుగా మానసికంగా తల్లిదండ్రులు పిల్లలు ఇబ్బందులు పడే పరిస్థితికి కారణమవుతున్నారు కాబట్టి వెంటనే ప్రైవేట్ పాఠశాలల్లో జరుగుతున్న యాజమాన్య వైఫల్యాలు అలాగే దౌర్జన్యంగా దళిత పిల్లలకు భారమవుతున్న..నోట్ బుక్స్ బెల్టు షూస్డ్రెస్సులు అమ్ముతున్న వారిపై ఎస్ సి, ఎస్ టి కఠినమైన చర్యలు తీసుకొని పిల్లల భవిష్యత్ కి ఆటంకం కలవకుండా విద్యాశాఖ అధికారి సహాయ సహకారాలు అందించాలని కుల వివేక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుంది. ఈ యొక్క కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ఓరుగంటి సాంబయ్య జిల్లా ఉపాధ్యక్షులు దూడపాక రాజేందర్ జిల్లా కమిటీ సభ్యులు కోడెపాక సదయ్య పాల్గొన్నారు.

# కాస్మొటిక్, మెస్ చార్జీలు పెంచాలి

### -కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు బొట్టు శివకుమార్ డిమాండ్

**చండూరు తరంగాలు**

చండూరు మండల కేంద్రంలో సాంఘిక సంక్షేమ, వెనుకబడిన తరగతుల హాస్టలను కెవిపిఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు, ఈ సందర్భంగా కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బొట్టుశివకుమార్ మాట్లాడుతూ, పెరిగిన ధరలకు అనుగుణంగా కాస్మోటిక్ మెస్ ఛార్జీలు పెంచాలని, సొంత భవనాలు నిర్మించాలని, నాణ్యమైన భోజనం అందించాలని కోరారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా బొట్టు శివకుమార్ మాట్లాడుతూ ప్రభుత్వాలు పాలకులు మారిన సంక్షేమ హాస్టల్లో తీరు మారలేదని వానొస్తే వలవల, గాలివస్తే గలగల తీరుగా ఉందని, హాస్టల్లకు ప్రహరి గోడలు, గేట్లులేక పాములు తేళ్లు వస్తున్నాయని అన్నారు. జిల్లాలో సంక్షేమ హాస్టళ్లకు పక్కా భవనాలు లేకపోవడం వలన అరకొర సౌకర్యాలతో విద్యార్థినీ విద్యార్థులు అసౌకర్యాలకు గురై అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, సబ్ ప్లాన్ నిధుల ద్వారా ప్రతి మండలంలో సంక్షేమ హాస్టల్లో సొంత భవనాలు నిర్మించి ఇవ్వొచ్చని




తెలియజేశారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు పక్కదారి మళ్లిస్తూ తమ స్వార్ధ ప్రయోజనాలకు పాలకులు వాడుకుంటున్నారని తెలిపారు. సంక్షేమ హాస్టల్ లో పాఠ్య పుస్తకాలు నోట్ బుక్స్, పెట్టెలు దుప్పట్లు ఇవ్వలేదని మెనూ సక్రమంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. వాచ్మెన్లు స్వీపర్లు వంట మనుషుల కొరత తీవ్రంగా ఉందని తెలిపారు. సంక్షేమ హాస్టళ్లకు మ్యాట్రిన్లు వార్డెన్లను ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని అన్నారు. ఒక్కొక్క వార్డెన్ కి రెండు మూడు హాస్టల్ ఇన్చార్జులుగా ఉన్నారని, వార్డెన్లు సంక్షేమ హాస్టల్ వద్దనే నివాసముండి విద్యార్థినీ విద్యార్థులను కంటికి రెప్పలా చూడాల్సిన బాధ్యత సిబ్బందిపై ఉందని తెలిపారు. నల్లగొండ జిల్లా వ్యాప్తంగా అన్ని సంక్షేమ హాస్టల్లో సర్వేలు నిర్వహించి సమస్యలపై పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేయనున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పొట్టి పాక శివ, కురుపాటి అశోక్, ఇరిగి నరసింహ, యాకోబ్, శ్రీను

# దుల్కర్ సల్మాన్ జోడీగా 'ఉప్పెన' బ్యూటీ.?



మలయాళ నటుడు దుల్కర్ సల్మాన్ 'కల్కి'లో మెరిసిన విషయం తెలిసిందే. ఈ సినిమాలో ప్రభాస్‌ను కాపాడే యోధుడి పాత్రలో కనిపించాడు. కనిపించింది కొద్దిసేపే అయిన గుర్తుండిపోయే పాత్రను పోషించాడు. అయితే దుల్కర్ సల్మాన్ ప్రస్తుతం 'లక్కీ భాస్కర్'తో ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. సార్ దర్శకుడు వెంకీ అట్లూరి దర్శకత్వంలో వస్తున్న ఈ చిత్రం సెప్టెంబర్‌లో ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఈ చిత్రం అనంతరం దుల్కర్ తమిళ దర్శకుడితో సినిమా చేయబోతున్నట్లు తెలుస్తుంది తమిళ దర్శకుడు సెల్వమని సెల్వరాజ్ దర్శకత్వంలో తన తదుపరి చిత్రాన్ని దుల్కర్ చేయబోతున్నట్లు సమాచారం. ఆ సినిమాలో దుల్కర్‌కి జోడీగా ఉప్పెన భామ కృతి శెట్టిని ఒకే చేసినట్లు సమాచారం. ఈ ప్రాజెక్టుని టాలీవుడ్ హీరో రానా నిర్మించడంతో పాటు ఈ మూవీలో కీలక పాత్రలో నటించబోతున్నట్లు తెలుస్తుంది. ఈ ప్రాజెక్ట్‌పై మరిన్ని వివరాలను త్వరలోనే వెల్లడించనున్నట్లు సినీ వర్గాలు తెలిపాయి




# రాజమౌళిపై నెట్‌ఫ్లిక్స్ డాక్యుమెంటరీ.. స్ట్రీమింగ్ ఎప్పుడంటే.?

టాలీవుడ్ దిగ్గజ దర్శకుడు ఎస్.ఎస్ రాజమౌళి గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. ఎన్టీఆర్ కథానాయకుడిగా వచ్చిన స్టూడెంట్ నం1 సినిమాతో మెగాఫోన్ పట్టిన ఇతను మొదటి మూవీతోనే సూపర్ హిట్ అందుకున్నాడు. ఈ చిత్రం అనంతరం ఎన్టీఆర్‌తోనే మళ్లీ సింహాద్రి అంటూ సినిమా తీసి ఇండస్ట్రీ హిట్ కొట్టాడు. ఆ తర్వాత సై, ఛత్రపతి, విక్రమార్కుడు, యమదొంగ, మగధీర, మర్యాద రామన్న, ఈగ సినిమాలతో బ్లాక్ బస్టర్‌లు అందుకున్నాడు. 2015లో వచ్చిన బాహుబలి సినిమాతో రాజమౌళి పేరు ప్రపంచవ్యాప్తంగా వినిపించింది. ఇక బాహుబలి 2 సినిమా అయితే ఏకంగా రూ.2000 కోట్ల వరకు వసూళ్లను సాధించింది. ఈ చిత్రం అనంతరం ఆర్ఆర్ఆర్ వంటూ వచ్చి బ్లాక్ బస్టర్ హిట్ అందుకోవడమే కాకుండా ఆస్కార్ సాధించిన తొలి తెలుగు చిత్రంగా రికార్డు సృష్టించారు. ఇదిలావుంటే జక్కన్న సినీ జీవితంపై ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్ డాక్యుమెంటరీ తీసింది. ఈ విషయాన్ని నెట్‌ఫ్లిక్స్ సోషల్ మీడియా వేదికగా స్వయంగా వెల్లడించింది. మాడర్న్ మాస్టర్స్ ఎస్.ఎస్ రాజమౌళి పేరిటా ఈ డాక్యుమెంటరీ వస్తుండగా.. ఈ చిత్రాన్ని ఆగష్టు 02 నుంచి స్ట్రీమింగ్ చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది.





# దుమ్ము రేపుతున్న కల్కి వసూళ్లు

## 800కోట్లకు చేరినట్లు చిత్రబృందం పోస్ట్

ప్రభాస్ కీలక పాత్రలో నాగ్ అశ్విన్ దర్శకత్వంలో తెరకెక్కిన 'కల్కి 2829 ఏడీ' హవా కొనసాగుతోంది. యాక్షన్ సన్నివేశాలు, విజువల్ ఎఫెక్ట్స్‌తో అత్యంత ప్రేక్షకాదరణ సొంతం చేసుకున్న ఈ చిత్రం కలెక్షన్ల వర్షం కురిపిస్తోంది. తొలిరోజే రూ.191.5 కోట్లు వసూలు చేసిన 'కల్కి' ఇప్పుడు రూ.800కోట్లను తన ఖాతాలో వేసుకుంది. ఈ విషయాన్ని తెలుపుతూ చిత్రబృందం పోస్ట్ పెట్టింది. ప్రభాస్ పాత్రకు సంబంధించిన ఓ ఫొటోను షేర్ చేసింది. ఈ మైథాలజీ సైన్స్ ఫిక్షన్ ఫిల్మ్ రూ.1000 కోట్ల క్లబ్‌లో చేరడమే తరువాయి అంటూ ప్రభాస్ అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు 'కల్కి 2829 ఏడీ' విడుదలకు ముందే అమెరికాలో ప్రభంజనం సృష్టించిన సంగతి తెలిసిందే. అయితే, తాజాగా అక్కడ ఈ చిత్రం నిడివి తగ్గించినట్లు తెలుస్తోంది. దాదాపు 3 గంటలపైన నిడివి ఉన్న 'కల్కి'.. ఇకపై 2.45 గంటలు ప్రదర్శితం కానుంది. చిత్ర నిర్మాణ సంస్థ పెట్టిన ఓ పోస్టర్‌లో ఈ విషయం స్పష్టమవుతోంది.

# లేటు వయసులో మాస్ మహారాజ్ రొమాన్స్

సీనియర్ హీరోలంతా స్క్రీన్ మీద రొమాంటిక్ సీన్స్ చేయటం మానేశారు. కోలీవుడ్ స్టార్స్ అయితే ఏకంగా తాత పాత్రల్లో నటిస్తున్నారు. కానీ ఈ సిచ్యుయేషన్‌లోనూ ఓ సీనియర్ స్టార్ రొమాంటిక్ సాంగ్స్‌తో రచ్చ చేస్తున్నారు. సినిమాల సక్సెస్ ఫెయిల్యూర్‌తో సంబంధం లేకుండా ప్రతీ సినిమాలో కాస్త బోల్డ్ సాంగ్ ఉండేలా ప్లాన్ చేస్తున్నారు. త్వరలో మిస్టర్ బచ్చన్‌గా ఆడియన్స్ ముందుకు వచ్చేందుకు రెడీ అవుతున్నారు సీనియర్ స్టార్ రవితేజ. హరీష్ శంకర్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ పీరియాడిక్ యాక్షన్ డ్రామాలో రొమాంటిక్ సీన్స్‌కు కూడా స్కోప్ ఇచ్చారు మేకర్స్. లేటెస్ట్ టీజర్‌లో అదే విషయాన్ని రివీల్ చేశారు. ఈ వయసులో రవితేజ ఇలాంటి సీన్స్ చేయటం గురించి ఇండస్ట్రీ సర్కిల్స్‌లో గట్టిగానే చర్చ జరుగుతోంది. మాస్ మహరాజ్ ప్రీవియస్ మూవీస్‌లోనూ ఇలాంటి సాంగ్స్ ఉన్నాయి మాస్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కిన టైగర్ నాగేశ్వరరావు సినిమాలో కూడా రొమాంటిక్ నెంబర్ ఉండేలా చూసుకున్నారు రవితేజ. ఈ సాంగ్‌లో కమర్షియల్ సినిమాకు కావాల్సిన రేంజ్‌లో హీరోయిన్‌ను గ్లామరస్‌గా ప్రెజెంట్ చేశారు. అయితే ఈ సాంగ్ కూడా సినిమాను కాపాడలేకపోయింది. మిగతా హీరోలు వయసుకు తగ్గ పాత్రల్లో నటిస్తుంటే రవితేజ మాత్రం ఇంకా మాస్ ఫార్ములా సినిమాలకే ఫిక్స్ అవ్వటం, కుర్ర హీరోయిన్లతో డ్యూయోట్ల పాడటం ఏంటన్న విమర్శలు కూడా వినిపిస్తున్నాయి. మరి ఈ విమర్శలకు మాస్ మహరాజ్ సక్సెస్‌తో చెక్ పెడతారేమో చూడాలి.



# అందాల 'ఓ భామ'కి పుట్టిన రోజు శుభాకాంక్షలు

జో సినిమాతో పరిచయమై యువత హృదయాలు దోచుకుంది తమిళ నటి మాళవిక మనోజ్ ఈ భామ ఇప్పుడు సుహాస్ సరసన ప్రేమకథా చిత్రం అయిన 'ఓ భామ అయ్యో రామ' లో నటిస్తుంది. ఈ చిత్రం షూటింగ్ ఇప్పటికే మొదలైంది. విఆర్ట్స్అండ్ చిత్రలహరి టాకీస్ పతాకంపై హరీష్ నల్లా, ప్రదీప్ తళ్లపు రెడ్డి ఈ చిత్రానికి నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. రామ్ గోదాల దర్శకుడుగా చేస్తున్నారు. అయితే మాళవిక మనోజ్ పుట్టినరోజు. ఈ సందర్భంగా తనకి విషెస్ చెబుతూ చిత్ర యూనిట్ ఒక పోస్టర్ ని రిలీజ్ చేసింది. ఒక కొలనులో పింక్ కలర్ పడవ మీద తామర పువ్వుల మధ్యలో హీరోయిన్ మాళవిక మనోజ్ క్యూట్ గా నుంచున్న ఫోస్ ని రిలీజ్ చేశారు. మరోసారి ఈ అందాల భామ యువత హృదయాలను దోచుకోవడానికి తెలుగులో 'ఓ భామ అయ్యో రామ'తో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రంలో సుహాస్, మాళవిక మనోజ్, అనిత హస్సా నందని, అలీ, తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సినిమాటోగ్రాఫర్: మణికందన్, సంగీతం: రథన్, ఆర్ట్ : బ్రహ్మ కడలి, కో ప్రొడ్యూసర్ ఆనంద్ గడగోని, ఎడిటర్: భవీన్ ఎమ్.షా, కాస్ట్యూమ్ డిజైనర్స్: అశ్వత్ అండ్ ప్రతిభ, పీఆర్ ఓ : ఏలూరు శ్రీను, మదూరి మధు, నిర్మాతలు: హరీష్ నల్లా, ప్రదీప్ తళ్లపు రెడ్డ, రచన-దర్శకత్వం: రామ్ గోదాల.



Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**